ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 20, జూన్ 2025 16 పేజీలు






# సత్ఫలితాలనిస్తున్న ఆపరేషన్ చేయూత

- జనజీవన స్రవంతిలో కలవడానికి మావోయిస్టులు మొగ్గు
- 12 మంది మావోయిస్టులు ఎస్పీ ఎదుట లొంగుబాటు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



16 లో..

**కొత్తగూడెం క్రైం, జూన్ 19 - ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81అండ్ 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న సదుపాయాలను గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న (12) మంది

## సింగరేణి వ్యాప్తంగా రేపు యోగా డే వేడుకలు

16 లో..


అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ
సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న
వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి హార్ధిక
శుభాకాంక్షలు
అన్ని తరగతులకు అడ్మిషన్లు ప్రారంభం
మార్గదర్శిని హై స్కూల్, ఇల్లందు
ఇందిరా నగర్, 14 నెంబర్ బస్తీ, కోర్టు ఏరియా



అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ
సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 29వ వార్షికోత్సవం
సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్ధిక
శుభాకాంక్షలు
చండ్రుగొండ మండల ప్రజలు
పణితి రవి, వార్త రిపోర్టర్, చండ్రుగొండ మం॥ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెల్ : 9441162888



# గనులలో ప్రమాదాలు జరగకుండా భద్రతపై అవగాహన

**- పాల్గొన్న డీడీఎంఎస్ బృందం**

**కొత్తగూడెం, జూన్ 19 – ప్రభాతవార్త:**

కొత్తగూడెంలోని ఇల్లందు క్లబ్‌లో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ బృంద సభ్యులతో భద్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. గురువారం ఇల్లందు క్లబ్ గనుల్లో ప్రమాదాలను జరగకుండా భద్రతపై అవగాహనను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ టి.ఆర్. కన్నన్ ఆదేశానుసారం కొత్తగూడెం రీజియన్ ( కొత్తగూడెం ఏరియా, మణుగూరు ఏరియా, ఇల్లందు ఏరియా) అధికారులతో గనులలో భద్రతపై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకుని వారికి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఇంట్రక్టివ్ సెక్షన్, సేఫ్టీ స్టేటస్ పై రివ్యూ ఇస్తూ, సేఫ్టీ పై సజెషన్స్‌ను ఇచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ వారి బృంద సభ్యులను పుష్పగుచ్ఛంతో సింగరేణి సంస్థ వివిధ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల నిమిత్తమై రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం భద్రతపై అవగాహన పెంచుటకు హాజరైన అధికారులకు పిపిటి ప్రజెంటేషన్ ద్వారా కార్పొరేట్ సేఫ్టీ డిపార్ట్మెంట్ వారు వివరించారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ( మెకానికల్) దిలీప్ కుమార్ మాట్లాడుతూ... మైన్స్/ ఉపరితల గనులలో వాహనాలు నడిపినప్పుడు స్పీడ్ లిమిట్ ఉండాలని అలాగే బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ లారీలు కూడా తప్పక స్పీడ్ లిమిట్ ను పాటించాలని అన్నారు. మెకానికల్ ఎక్విప్మెంట్ వాడేటప్పుడు మెటీరియల్ టూల్స్ యొక్క ఎక్స్పైరీ డేట్ మరియు వాటి సామర్థ్యత ఎంతవరకు ఉంటుందో తెలుసుకొని వాటి ఎక్స్పైరీ సమయంలో వాటిని రీప్లేస్మెంట్ చేస్తూ ఉంటే ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) సనత్ కుమార్ మాట్లాడుతూ... ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహించిన తర్వాత వాటి వివరాలను తెలిపే ఫీఫ్ బ్యాక్ మీటింగ్లను నిర్వహించాలని తద్వారా అవగాహన వలన ఇంప్లిమెంటేషన్ చేసిన పనులను తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) కమలేష్ కుమార్ వర్మ మాట్లాడుతూ.... మైన్స్/ ఉపరితల గనులలో సూపర్వైజర్స్ స్టాఫ్ సరిపడా ఉండేలా చూసుకోవాలని అలాగే ఎస్ఓపి లను తప్పక పాటించాలని ఎక్విప్మెంట్ క్వాలిటీని తప్పక పరీక్షించాలని అలాగే మైన్స్/ ఉపరితల గనులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ కూడా ఒకేషనల్ ట్రైనింగ్ చేయించి పనులు చేసినట్లయితే ప్రమాదాలను అరికట్టవచ్చని తెలియజేశారు, డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) ఆనంద్ వేల్ మాట్లాడుతూ... ఎలక్ట్రికల్ ఇంజనీర్లను ఎప్పటికప్పుడు షార్ట్ ఏజ్ లేకుండా ఫుల్ ఫీల్ చేసినట్లయితే ఎలక్ట్రికల్ సెక్షన్‌లో ప్రమాదాలను అరికట్టవచ్చని కావాల్సినంత అధికారులు







లేనట్లయితే ప్రమాదాలు జరుగుటకు అవకాశం ఉందని అన్నారు, సీనియర్లు రిటైర్మెంట్ దగ్గరగా ఉన్నందున జూనియర్లను సీనియర్లతో ట్రైనింగ్ సెక్షన్స్ను రెగ్యులర్ గా నిర్వహించి వారికి ట్రైనింగ్ ఇప్పియ్యాలని అలాగే ట్రైనింగ్ సెషన్స్ లను ఇంప్రూవ్ చేయాలని క్రిటికల్ సిచువేషన్ లలో సెకండ్ ఆప్షన్ థింగ్స్ లను క్రియేట్ చేసుకుని వాటిని ఇంప్రూవ్ లో చేయాలని మరియు ముఖ్యంగా లోటు సిస్టంలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని సూచించారు.


డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్), ఎస్ఓటు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ అశోక్ కుమార్ మాట్లాడుతూ... కాంట్రాక్ట్ వర్కర్స్ యొక్క మినిమమ్ వేజెస్ ఇంప్లిమెంటేషన్ ను తప్పక పాటించాలని రూఫ్‌లను సైడ్‌లను తప్పక తనిఖీ చేయాలని తద్వారా రూపాల్ సైట్ ఫాల్స్ జరక్కుండా ఉంటాయని అన్నారు. సింగరేణి సంస్థ అధికారులు జిఎం కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు గారు, జిఎం మణుగూరు ఏరియా డి. రామచందర్ గారు, ఇల్లందు ఏరియా వి.కృష్ణయ్య గారు, జిఎం (సేఫ్టీ) సిహెచ్. శ్రీనివాసరావు, జిఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ కేజీ తివారి, జిఎం (ఈ ఎం) ఓసిపీస్ డివిఎస్ సూర్యనారాయణ, జిఎం (ఈ ఎం) యుజి మైన్స్ రఘురాం రెడ్డి, జిఎం (ఈ ఎం) వర్క్ షాప్స్ ఫ్రెజరాల్డ్, జిఎం (ఈ ఎం) తిరుమల రావు, జిఎం (ఈ ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర్ రావు, కొత్తగూడెం రీజియన్ లోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలోని ఉన్నతాధికారులు అధికారులు పాల్గొన్నారు.

# ఆట వస్తువు మింగిన బాలుడు

**ప్రాణాపాయం నుంచి కాపాడిన వైద్యులు డాక్టర్ ప్రవీణ్**

**ఖమ్మం ,జూన్ 19, ప్రభాతవార్త:**





చిన్నపిల్లలు ఆడుకునే గన్‌లో ఉండే బుల్లెట్ ఆకారం కలిగిన ఆట వస్తువును ఓ బాలుడు మింగి ప్రాణాపాయ పరిస్థితికి వచ్చాడు. ఖమ్మం నెహ్రూ నగర్ లోని ప్రవీణ్ ఇ ఎన్ టి హాస్పటల్‌కు చికిత్స నిమిత్తం వచ్చిన ఆ బాలుడిని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం జి వి ప్రవీణ్ అన్ని పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ ద్వారా ఆ వస్తువును తొలగించి బాలుడు ప్రాణాలను కాపాడారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పాత పోచారం గ్రామానికి చెందిన పి. షణ్ముఖ్ (5) గత ఏడాది క్రితం ఆటలాడుకుంటూ గన్ లాంటి పరికరం లో ఉన్న బుల్లెట్ లాంటి ఆట వస్తువును మింగాడు. మెదటకు సరఫరా అయ్యే రక్తనాళాలు ను డామేజ్ చేసే విధంగా రోజురోజుకు ఒత్తిడి పెరిగిపోతూ ఉండటంతో తీవ్రమైన నొప్పితో బాధపడుతూ వస్తున్నాడు. తీవ్రమైన గొంతు నొప్పితో బాధపడుతున్న ఆ బాలుడి పరిస్థితిని గమనించిన తల్లిదండ్రులు ఖమ్మంలోని నెహ్రు నగర్ ప్రాంతంలో ఉన్న చెవి, ముక్కు ,గొంతు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం జి వి ప్రవీణ్ ఆ బాలుడిని పరీక్షించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి రెండు గంటల పాటు ఆపరేషన్ చేసి మింగిన ఆట వస్తువును తొలగించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో గురువారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. బాలుడి తల్లిదండ్రులు డాక్టర్ ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తూ తమ కుమారుడి ప్రాణాలు కాపాడినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. అపాయింట్‌మెంట్ ఇవ్వండి

**- ఎన్నికల ముందు ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోండి**

**కొత్తగూడెం, జూన్ 19 – ప్రభాతవార్త:**



2014 నోటిఫికేషన్ ఆధారంగా స్థానిక ఎన్నికలో జెడ్పిటిసి, ఎంపీటీసీ అమలు చేయాలని డిమాండ్ లక్షలాదిమంది ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాల అభివృద్ధి సంక్షోభంలో పడింది ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వాన్ని కోరారు. షెడ్యూల్డ్ హక్కుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ కొత్తగూడెం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల కార్యాలయం నుండి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయిమ్నెట్ కనిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్ర పీసీసీ అధ్యక్షుని హోదాలో ఎనుముల రేవంత్ రెడ్డి తన నివాసం హైదరాబాద్‌లో బొమ్మెర శ్రీనివాస్ బృందం కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల స్థానిక జడ్పిటిసి, ఎంపీటీసీ రిజర్వేషన్ జనరల్ లో కలపడం వల్ల ఏజెన్సీ ప్రాంతలక్షలాదిమంది ఎస్సీ కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా తీరని అన్యాయం జరిగిందని విన్నవించారు. స్పందించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపు కోసం ఎంతో కృషి చేసినామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు ఇచ్చిన హామీని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోని 2014 స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఆధారంగా అమలు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల అభివృద్ధి పై వివక్షత అణచివేత జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల సమస్య పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు.

## ప్రాణం తీసిన అతివేగం...

**కొణిజర్ల జూన్ 19 ప్రభాతవార్త:**

అతి వేగంతో బైక్ నడిపి ఓ వ్యక్తిని ఢీ కొట్టి ప్రాణం తీసిన ఘటన మండల పరిధిలో తీగల బంజరలో గురువారం చోటుచేసుకున్నది. వివరాల్లోకి మండల పరిధిలో తీగల బంజర గ్రామానికి చెందిన సయ్యద్ గోరీబీ అనే మహిళ గురువారం ఉదయం సుమారు 08 గంటల సమయంలో తన ప్రత్తి చేనుకు వెళ్తుండగా, సింగరాయ పాలెం గ్రామానికి చెందిన సత్తెనపల్లి సాయి కృష్ణ తన మోటార్ బైక్ పై నిర్లక్ష్యంగా వస్తూ అతివేగంగా వచ్చి ఎదురుగా నడుడుచు కుంటూ వెళ్తున్న మహిళ గోరీబీని ఢీ కొట్టడంతో అపస్మారస్థితిలోకి వెళ్లిన క్షతగాత్రురాలిని వైద్య చికిచ్చ నిమిత్తం ఖమ్మంలో ఓప్రయివేట్ వైద్యాశాలకు తీసుకొని వెళ్లగా అప్పటికే మృతి చెందినదని వైద్యులు తెలపడంతో మృతుని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా, వెంటనే స్థానిక కొణిజర్ల ఎస్సై జి సూరజ్ కేసు నమోదు చేసి, మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం ప్రభుత్వ వైద్యాశాలకు తరలించినామని, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఇట్టి ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అతివేగంతో బైక్ నడపడం వల్లే నిండు ప్రాణం బలి కొన్నదని కుటుంబ సభ్యులు వాపోతూ, రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

## సండే బ్రిక్స్ ఓపెన్ చాలెంజ్ - ప్రతి ఒక్కరికీ అవకాశం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, జూన్ 19 - ప్రభాతవార్త:**

'పర్యావరణ హితంగా మట్టి ఇటుకలు తయారు చేయండి - ఆరోగ్యాన్ని పొందండి - బహుమతులు గెలుచుకోండి" అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఒక ప్రకటనలో తెలిపారు. "సండే బ్రిక్స్ చాలెంజ్" పేరుతో మన జిల్లా యంత్రాంగం వినూత్నంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ఈ నెల 22.06.2025 (ఆదివారం), ప్రగతి మైదానం, కొత్తగూడెంలో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు జరిగే ఈ ఓపెన్ ఛాలెంజ్లో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనవచ్చని తెలిపారు. బెంగళూరులోని సీఎస్ఈబీ నిపుణులు సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ప్రగతిమైదానంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఇది కేవలం పోటీ మాత్రమే కాదని, కొద్దిసేపు మట్టితో పనిచేసే అనుభవం ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని, మార్పు పట్ల కొత్త దృష్టిని కలిగిస్తుందన్నారు. ఎక్కువ ఇటుకలు తయారు చేసిన వ్యక్తిని "బ్రిక్స్ ఛాంపియన్" గా గుర్తించి, తాను స్వయంగా టీషర్ట్ బహుమతి అందజేయడం జరుగుతుందని తెలిపారు. యువత, వాకర్లు, పౌరులు, విద్యార్థులు ఉదయం 7 గంటలలోపు హాజరై ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక వనరుల వినియోగం, శ్రమకు గౌరవం, ఆరోగ్యకరమైన జీవనశైలి, సామాజిక ఐక్యత, వ్యక్తిగత చొరవ వంటి విలువలను పెంపొందించాలనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా, ఓపెన్ చాలెంజ్ అనంతరం అధికారులు, ఉద్యోగుల కోసం ఇట్టి ఇటుకలు తయారీ పై వర్క్‌షాప్ ఉదయం 9:00 గటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడుతుందని కలెక్టర్ తెలిపారు.

## రూ. 7700.87 కోట్లు రుణ ప్రణాళిక

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, జూన్ 19 - ప్రభాతవార్త:**

2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.7700.87 కోట్లు లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి అని కలెక్టర్ కోరారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ డీసీసీ, డీఎల్ఆర్సీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళికను ఖరారు చేశారు. అలాగే గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జీపీవై రుణాలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. 202425 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 5242.49 కోట్ల కు గాను 3960.63 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. వివిధ పథకాల్లో మంజూరైన రుణాల రికవరీపై శ్రద్ధ వహించాలని కోరారు. యువతకు ఉపాధి కల్పించే విషయంలో చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. అనంతరం 202526 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళికను రూ.7700.87 కోట్లతో కలెక్టర్ ఆవిషరించారు. వ్యవసాయ అవసరాల కోసం రూ.3838.00 కోట్లు ఎంఎస్ఎంఈ కింద రూ.847.80 కోట్లు, ఇతర రంగాలకు రూ.4,883.99 కోట్ల రుణాలుగా బ్యాంకర్లు అందజేయాలని కోరారు. రుణాల కోసం బ్యాంకులకు వచ్చే రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పంటల సాగుపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న రైతు వేదిక వద్ద బ్యాంకు వారు శిబిరాలు ఏర్పాటు చేసి రైతులకు రుణ సహాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య, పశుసంవర్ధక శాఖ డిడి వెంకటేశ్వర్లు మరియు అన్ని బ్యాంకుల మేనేజర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చోరీ చేసిన వ్యక్తిని రిమాండ్ తరలింపు

**- నగదు, బంగారం స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



మండలంలోని వరస దొంగతనాలతో పెబ్బేలు ఎత్తుతున్న ప్రజలకు కాస్తంత ఊరట కలిగించిన పోలీసులు మండలంలో దొంగతనాలపై నిగ బెట్టిన ఎస్సై శివరామకృష్ణ తన సిబ్బందితో అనునిత్యం గ్రామాల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేయగా 15 తారీకు ఓ ఇంట్లో దొంగతనం చేసిన వ్యక్తిని మూడో రోజులోనే పట్టుకుని రిమాండ్ చేసినట్లు ఎస్సై విలేకర్ల సమావేశంలో వెల్లడించారు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన విన్నబోయిన వెంకటేశ్వర్లు అనే అతను తన ఇంట్లో 10 గ్రాముల బంగారంతో పాటు వెండి 50 వేల రూపాయలు ఉంచి తను భార్య ఆరోగ్యరీత్యా ఏలూరు హాస్పటల్ కు 15వ తారీకు పెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి బీరువాలో ఉన్న బంగారపు వస్తువులు వెండి అలాగే 50 వేల రూపాయలు నగదు కనిపించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినాడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా గురువారం ఎస్సై శివరామకృష్ణ తన సిబ్బందితో వెహికల్ చెకింగ్ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనపడగా అతని విచారించగా అతని పేరు విన్నబోయిన రాము అని రావికంపాడు గ్రామంలో దొంగతనం చేసింది తానే అని చెప్పగా అతనిని చెక్ చేయగా అతను వద్ద దొంగలించిన బంగారం మరియు వెండి వస్తువులతో పాటు 20 వేల రూపాయలు నగదు చంద్రుగొండ పోలీసులు స్వాధీనం పరుచుకొని రాముని రిమాండ్ నిమిత్తం కోర్టుకి తరలించినట్లు పోలీసులు తెలిపారు.



## పీడీఎఫ్ బియ్యాన్ని పట్టుకున్న సివిల్‌సప్లై డీటీ

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19 :**



మణుగూరు మండలం వాగుమల్లారం గ్రామంలో పోతుల వెంకట్‌చౌదరి ఇంట్లో గురువారం అక్రమంగా నిల్వచేసిన 30బస్తాల పీడీఎఫ్ బియ్యాన్ని సివిల్‌సప్లై డీటీ శివకుమార్ పట్టుకొని సీజ్‌చేసినట్లు తెలిపారు.

## వైరాలో 145 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

**వైరా, జూన్19, ప్రభాతవార్త:**



వైరా పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఎస్సై పి.రామారావు ఆధ్వర్యంలో గురువారం ఉదయం అక్రమంగా తరలుతున్న 145 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. కల్లూరు నుంచి గజ్వేల్‌కు ఏపి 29టిఏ 7032 నెంబర్ గల లారీలో అక్రమంగా 145 క్వింటాళ్ళ రేషన్ సన్న బియ్యం తరలిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న వైరా పోలీసులు జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రేషన్ బియ్యం తరలిస్తున్న లారీలో 290 బ్యాగులతో ఉన్న 145 క్వింటాళ్ళ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. అక్రమంగా బియ్యం రవాణా చేస్తున్న లారీని పోలీసులు సీజ్ చేశారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**- మరొకరికి తీవ్ర గాయాలు**

**పెనుబల్లి, ప్రభాతవార్త, జూన్ 19:**



పెనుబల్లి మండలంలో గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో తల్లి మృతిచెందగా కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారిపై గుర్తుతెలియని లారీ బైక్ ని ఢీకొట్టడంతో తల్లి గుడికందుల సావిత్రి (60) అక్కడికక్కడే మృతి చెందగా కుమారుడు కోటేశ్వరావుకి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే బోనకల్లు మండలం గార్లపాడు గ్రామానికి చెందిన గుడికందుల కోటేశ్వరావు సత్తుపల్లిలో స్కూల్ అసిస్టెంట్గా పనిచేస్తున్నారు. స్వగ్రామం గార్లపాడు నుండి తన బైక్ పై తల్లి సావిత్రితో కలిసి సత్తుపల్లి కి వెళుతున్నాడు. ఈ క్రమంలో పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామం వద్దకు చేరుకోగానే బైక్ పై ఉన్న లగేజ్ ని సరిచేసుకునేందుకు బైక్ నిలిపివేశారు. ఈ క్రమంలో సత్తుపల్లి పై వెళుతున్న గుర్తు తెలియని లారీ ఆగి వున్న బైక్ ని ఢీ కొట్టడంతో సావిత్రి అక్కడికక్కడే దుర్మరణం చెందింది. కోటేశ్వరావుకి తీవ్ర గాయాలయ్యాయి. కోటేశ్వరరావు హెల్మెట్ ధరించడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రమాద సమాచారం తెలుసుకున్న వియ్యం బంజర ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి తీవ్రంగా గాయపడిన కోటేశ్వరావుని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సావిత్రి మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. ఈ ఘటనపై ఎస్సై వెంకటేష్ విచారణ చేపట్టారు.

## ఎదురెదురుగా బైక్ లు ఢీ

**- ఇద్దరికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం**

**ములకలపల్లి, జూన్ 19 ప్రభాతవార్త :**



ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీకొనగా ముగ్గురికి తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధిలోని మాధారం గ్రామశివారులో గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మాధారం గ్రామానికి చెందిన గుమ్మడి శ్రీకాంత్ పూసుగూడెం నుంచి మాధారం తన ఇంటికి వస్తుండగా గ్రామశివారులో మాధారం వైపు నుంచి పాల్వంచకు వెళుతున్న స్కూటీని వేగంగా వచ్చి ఢీకొట్టాడు. అదే సమయంలో శ్రీకాంత్ వాహనం వెనుక ఉన్న మరో ద్విచక్రవాహనం కూడా అదుపుతప్పి కిందపడింది. ఈ సంఘటనలో గుమ్మడి శ్రీకాంత్ తలకు తీవ్రగాయాలు కాగా మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. అదే సమయంలో ములకలపల్లి వైపు వెళుతున్న తహశీల్దార్ గన్యా కారును ఆపి గాయపడిన వ్యక్తులను ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు 108కు ఫోన్ చేయగా అంబులెన్స్ ఎంతకీ రాకపోవడంతో స్వయంగా తన కారులో పాల్వంచ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించగా శ్రీకాంత్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు.

# పాలస్తీనా, ఇరాన్ లకు భారత్ అండగా నిలవాలి

**-వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన**



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

సామ్రాజ్యవాద దేశం అమెరికా అండతో ఇజ్రాయిల్ పాలస్తీనాపై బాంబు, వైమానిక దాడులు లకు పాల్పడుతుంన్నదని, నేడు ఇరాన్ పై కూడా దాడులకు తెగబడిందని ఈ దాడులను తీవ్రంగా ఖండించాలని కోరుతూ వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం అమరవీరుల స్థూపాల వద్ద పాలస్తీనా సంఘీభావం గా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ పాలస్తీనా, ఇరాన్ ల పై మారణ హోమాన్ని, యుద్ధాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. గత 20 నెలలుగా పాలస్తీనా పై ఇజ్రాయిల్ బాంబు వైమానిక దాడులతో పాలస్తీనాలో ఇప్పటికే దాదాపు 50 వేల మంది మరణించారని ఆందోళన వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం పాలస్తీనా ప్రజలకు అండగా నిలవాలని ఇజ్రాయిల్ తో అన్ని సైనిక భద్రత సహకారాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గత అనేక ఏండ్లగా భారతదేశం పాలస్తీనా, ఇరాన్లకు సానుకూలంగా ఉండేదని నేడు మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం నోరు మెదపకపోవడం దారుణమని అన్నారు. పాలస్తినా, ఇరాన్ లకు భారతదేశం అండగా నిలవాలని డిమాండ్ చేశారు.. అమెరికా అండతోనే ఇజ్రాయిల్ ఈ దాడులకు తెగబడుతుందని ఇటీవల కాలంలో ఇరాన్ పై సైతం యుద్ధాన్ని ప్రకటించి బీభత్సం సృష్టిస్తుందని విమర్శించారు. ఐక్యరాజ్యసమితి ఈ దారులను ఖండించిన అంతర్జాతీయ చట్టాలను మానవ హక్కులను సైతం ఇజ్రాయిల్ రాస్తుందని అన్నారు. యుద్ధం వద్దుశాంతి ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గద్దం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి లక్ష్మి, సిపిఐ పట్టణ కార్యదర్శి మా రెడ్డి శివాజీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు కెచ్చల కల్పన లు ప్రసంగించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాదెళ్ల లీలావతి, యు జ్యోతి, నకరికంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్ జీవనజ్యోతి అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్, భూపేంద్ర, కనక శ్రీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మినగరం గ్రామంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత, ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి లక్ష్మినగరం గ్రామంలో గల మండల పరిషత్ పాఠశాలలోని పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు( అబ్బులు) మాట్లాడుతూ ..రాహుల్ గాంధీ జోడో యాత్రతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారని, బావి ప్రధాని మన రాహుల్ గాంధీనే ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెలగ వెంకటరమణారెడ్డి, గడ్డం బాలాజీ, బైరెడ్డి సీతారామరావు, కెల్లా శేఖర్, కుర్సం మారయ్య, పోడియం సుబ్బారావు, కొండపల్లి నరేంద్ర, అయ్యప్ప రెడ్డి శ్రీధర్, మోత్కూరి శ్రీకాంత్, బెర్రీ ధర్మేంద్ర రెడ్డి, జీడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# డీ -అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన డీఎం అండ్ హెచ్‌వో

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని డీ -అడిక్షన్ సెంటర్‌ను డీఎం అండ్ హెచ్ డా.ఎల్.భాస్కర్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వోలు డా.ఎస్.జయలక్ష్మి, డా.చైతన్యలు సందర్శించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి వారి చికిత్సకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను అంచనా వేశారు. కేంద్రం ఇంచార్జ్ డా.ఉదయ్ అనుసరిస్తున్న చికిత్స ప్రోటోకాల్‌ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వ్యసనం నుంచి కోలు కోవడంలో సహాయపడడానికి వివిధ వైద్య, మానసిక సహాయ విధానాలను ఆయన వివరించారు. రోగులు వారి వైఖరిలు, ప్రవర్తనలను మార్చుకోవడంలో కౌన్సిలింగ్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అధికారి ఎం.డీ.ఫైజ్మోహియుద్దీన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌వో బీ.సోమ్లానాయక్ తదితరులు ఉన్నారు.

## దాశరథి శతజయంతిని అధికారికంగా నిర్వహించాలి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

తెలంగాణ సాహితి యోధుడు పద్యరచన కావ్య పితామహుడు దాశరధి కృష్ణమాచార్య శతజయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని లక్ష్మీనగరానికి కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప మహోన్నతకవి దాశరథి అని తన కవితలతో తెలంగాణ కోటి రతనాల వీణ అగ్నిజ్వాలలను రగిలించి విప్లవ స్పూర్తి, చైతన్యపరిచి తెలంగాణ ఏర్పాటుకు దాశరథి కృషి చేశారని, జూలై 22న జరిగే దాశరధి శతజయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి సంగీత, సాహిత్య కళారంగాల్లో విశేషంగా కృషి చేసిన ఉద్దండులకు దాశరథి కృష్ణమాచార్య 2025 పేరిట ప్రభుత్వం అవార్డులు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సిపిఐ మండల కార్యదర్శిగా సబ్కం నాగేశ్వరరావు

**-సహాయ కార్యదర్శిగా పాండవుల బిక్షం**

**బూర్గంపహాడ్, జూన్ 20, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సారపాక కపర్తి భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల 18వ మహాసభ విజయవంతంగా జరిగింది. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే షాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య, నియోజకవర్గ కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మీ కుమారిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన మండల కార్యదర్శి సబ్కం నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా పాండవుల బిక్షం, ముదిగొండ బాలకృష్ణ, 18 మంది కార్యవర్గసభ్యులు 40 మంది, కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సబ్కం నాగేశ్వరరావు , సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం లు మాట్లాడుతూ మండల కార్యదర్శిగా ఎన్నుకున్న పార్టీ సభ్యులకు పార్టీ జిల్లా నాయకులకు అందరికీ ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం కష్టపడి పని చేస్తానన్నారు. మండలంలో ఉన్న ప్రధాన మైన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కొరకు దశల వారి ఉద్యమాలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మండల కార్యదర్శి ముష్వా వెంకటేశ్వరరావు(లడ్డా), జిల్లా నాయకులు పేరాల శ్రీనివాసరావు, అలవాల సీతారామిరెడ్డి, బర్ల వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి, బలరాం, పిచ్చమ్మ, వంకాయలపాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నాచురల్ ఫార్మింగ్‌పై అవగాహన

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలంలోని దోసిల్లపల్లి గ్రామం పైలట్ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ పథకం సహజ వ్యవసాయం (నాచురల్ ఫార్మింగ్) లో భాగంగా 125 మంది రైతులతో నాచురల్ ఫార్మింగ్ చేయించే విధంగా వారికి అవగాహన కల్పించాలని అట్టి రైతుల యొక్క వ్యవసాయ భూమి నందు మట్టి నమూనాలు వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.డీ.అఫ్రిద్ సేకరించారు. ఇట్టి మట్టి నమూనా సేకరణ కార్యక్రమంలో ఐటీసీ ఎంఎస్‌కే (బంగారు భవిష్యత్) మైరాడ సంస్థకు సంబంధించిన నాగేశ్వరరావు, నవీన్, రైతులు బీరబోయిన శేఖర్, కణితి విజయ్, కణితి రవీంద్ర, రేసు శ్రీను లక్ష్మి కాలనీ, పంచాయతీ గుమస్తా ముదిగొండ సతీష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు పట్ల క్రమశిక్షణ కలిగి ఉండాలి

**-ఉన్నత పాఠశాలలో చైల్డ్‌లేబర్‌యాక్ట్‌పై అవగాహన**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలోని నరసాపురం గ్రామంలో గల సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మి మెమోరియల్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు భద్రాచలం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ శివ నాయక్ ఆదేశాల మేరకు చిల్డ్రన్స్ పారా లీగల్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో చైల్డ్ లేబర్ యాక్ట్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు రావాలని, చదువు పట్ల క్రమశిక్షణ కలిగి ఉండాలని, గౌరవించాలని, చదువు యొక్క ఆవశ్యకతను వివరిస్తూ 14 సంవత్సరాలలోపు బాలబాలికలు దుకాణంలో పని చేయకూడదని, మధ్యలో చదువు మానేసిన విద్యార్థులు ఉంటే మాకు తెలియపరచాలని అన్నారు. అంతేకాకుండా బాల్యవివాహాలు చేసుకోరాదని బాలికలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరం నిండి ఉండాలని ఇప్పుడు వివాహం చేసుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా మైనర్ వివాహాలు మా దృష్టికి తీసుకువచ్చినట్లైతే భద్రాచలం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ వారి దృష్టికి తీసుకెళ్లి చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడునని, అదేవిధంగా ఫోక్సో కేసు నమోదు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, చిల్డ్రన్స్ పారా లీగల్ వాలంటీర్ పిలకా వెంకటరమణ రెడ్డి పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సీ.ఎం.పి.ఎఫ్ కమిషనర్‌కు వినతి

రుద్రంపూర్, జూన్ 19 – ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా లో పనిచేయుచున్న సింగరేణి, కాంట్రాక్ట్ కార్మికుల యొక్క సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ సెటిల్మెంట్ సమస్యలపై సీ.ఎం.పి.ఎఫ్, కమిషనర్ కనకమ్మను కలిసి ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ వినతి పత్రాన్ని అందించారు. కార్మికుల యొక్క సీ.ఎం.పి.ఎఫ్, క్లెయిమ్స్ కోసం, సి.కేర్స్ యాప్ ద్వారా అప్లై చేయడం వల్ల బాగా కాలయాపన జరుగుతుంది అలా కాకుండా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలి, సెటిల్మెంట్ అయిన నగదు మొత్తాన్ని వెంటనే వారి యొక్క బ్యాంకు ఖాతాలో జమ చేసేలా చూడాలి, కాంట్రాక్టర్ ప్రతి రెండు సంవత్సరాల కు ఒకసారి మారడం వలన కాంట్రాక్ట్ కార్మికు ల యొక్క ఖచ్చితమైన రికార్డులు లేకపోవడం వలన సి.కేర్స్ నందు చిన్న తేడా ఉన్న మరల రిటన్ పంపడం వలన బాగా ఆలస్యం అవుతున్నది, అలా కాకుండా ఏదైనా సర్దుబాటు ఉంటే సంబం దిత అధికారి ద్వారా సరిచేసి మరల రిటన్ రాకుండా క్లైమ్ చేయగలరు, కార్మికుల యొక్క అన్ని ప్రైవేట్ బ్యాంకులను సి.కేర్స్ నందు అనుమతి అనుమతించగలరు, సీ.ఎం.పి.ఎఫ్, వలన కాంట్రాక్ట్ కార్మికులకు ఆపద సమయంలో ఉపయోగపడతాయని భావించి చాలీచాలని జీతాలతో బ్రతుకుతున్నారు కానీ అవసరమై నప్పుడు ఆరు ఏడు నెలలైనా డబ్బు అందక పోవడంతో చాలా ఇబ్బందులు గురవుతున్నా రు, కాంట్రాక్ట్ కార్మికుల యొక్క సీ.ఎం.పి.ఎఫ్, నిధుల బ్యాలెన్స్ వివరాలను ప్రతి సంవత్స రం అప్డేట్ చేసి సంబంధిత డిపార్ట్మెం ట్ వారికి అందజేయాలి, కాంట్రాక్ట్ కార్మికుల మొబైల్ లో వారి యొక్క వివరాలు ఎప్పటికప్పుడు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం పిఎఫ్ కమిషనర్ కనకమ్మపై సమస్యలపై వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# అమెరికా సామ్రాజ్యవాద కాంక్ష భాగమే పాలస్తీనాపై యుద్ధం

**- ఆయుధ వ్యాపారాన్ని విస్తరించేందుకు దేశాలమధ్య చిచ్చుపెడుతున్న ట్రంప్**

**- ఇరాన్..ఇజ్రాయిల్ యుద్ధంపై మోడీ నోరుమెదపాలి**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, జూన్ 19 – ప్రభాతవార్త:





ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను కందిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో నిరసకొత్తగూడెం : ఆయుధవ్యాపారాన్ని విస్తరించుకునేందుకు దేశాల మధ్య చిచ్చుపెడుతూ యుద్ధాలకు అమెరికా ప్రేరేపిస్తోందని, ఇది ట్రాంప్ సామ్రాజ్యవాద కాంక్షకు ఇరాన్..ఇజ్రాయిల్ యుద్ధం పరాకాష్ట అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శించారు. వామపక్ష పార్టీల జాతీయ కమిటీల పిలుపులో భాగంగా గురువారం సంఘీభావ దినాన్ని పాటిస్తూ సిపిఐ, సిపిఎం, న్యూ డెమోక్రసీ కార్యాలయాల నుంచి బస్టాండు సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ దేశాలను తన చెప్పుచేతల్లో పెట్టుకొని కర్రపెత్తనం చేస్తోందని ఆరోపించారు. రెండు దశాబ్దాలుగా పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ నిరంతర బాంబు, వైమానిక దాడులకు పాల్పడుతూ లక్షలాదిమందికి పొట్టన పెట్టుకుంటూ మారణహోమాన్ని సృష్టిస్తుంటే అంతర్జాతీయ చట్టాలు, మానవహక్కులు హరించుకుపోతున్న పరిస్థితిలో పాలస్తీనా ప్రజలకు యావత్ ప్రపంచం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికా ప్రోత్సహంతో ఇజ్రాయిల్ జరుపుతున్న భీభత్సవాన్ని నిలిపివేయాలని శాంతి ఖాముఖులు రోడ్లెక్కి ఇతర దేశాలకు స్ఫూర్తినివ్వాలని పిలుపునిచ్చారు. అమెరికా ముందు మోకరిల్లే విధానాలకు స్వస్తిచెప్పి ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధంపై ప్రధాని ట్రంపుకు వ్యతిరేకంగా మోడీ నోరువిప్పాలని, యుద్ధం నిలిపివేసి అక్కడి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, న్యూ డిమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, న్యూ డిమోక్రసీ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, న్యూ డిమోక్రసీ నాయకులు కె సురేందర్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, నేరెళ్ల రమేష్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, యూసుఫ్, షాహీన్, సిపిఎం జిల్లా నాయకులు ఏజే రమేష్, బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, ఎస్ లక్ష్మీ, న్యూ డిమోక్రసీ గౌని నాగేశ్వర్ రావు, కల్తీ వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మీ, ప్రణయ్, మాస్ లైన్ నాయకులు జాటోత్ కృష్ణ, మాచర్ల సత్యం, అమర్లపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని వినతి

కొత్తగూడెం, జూన్ 19 – ప్రభాతవార్త:



భద్రాద్రి కోతగూడెం జిల్లాలో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని సేవాలాల్ బంజారా సేన నాయకులు ఎస్టీ ట్రైబల్ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను కలిసి విన్నవించారు. ఢిల్లీలోని ట్రైబల్ కమిషన్ కార్యాలయంలో సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ గిరిజన సమస్యల పై వినతి పత్రం అందజేసీ మాట్లాడారు. లావుడియా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన సమస్యలు గురించి వివరించడం జరిగింది . జిల్లాలో ఏజెన్సీ ఏరియా 1/70 యాక్ట్ పీసా చట్టం నీ అధికారులు పకడ్బందీగా అమలు పరచడం లేదని, గిరిజన ప్రాంతాల్లో గిరిజన నేతరలు భూ కబ్జాలు చేసుకొని అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, అదుపు చేయవలసిన జిల్లా అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని కమిషన్ సభ్యుడికి తెలిపారు. జిల్లాలో జరుగుతున్నటువంటి అక్రమాలపై జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టి సారించి గిరిజన ప్రజలకు న్యాయం చేకూర్చాలని కోరారు. పలు అంశాలపై ఆయన స్పందించి సమయాన్ని బట్టి జిల్లాకు స్వయంగా వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో గిరిజన నాయకులు నునావత్ రాంబాబు నాయక్, టి డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షుడు వాంకుడోత్ హత్తి రామ్ నాయక్, సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్య రవి రాథోడ్ నాయక్, మాజీ సర్పంచ్ భుక్యా పాప నాయక్ తదితరులు ఉన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# విలువలతో కూడిన విద్యను అందించాలి: ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, జూన్ 19 – ప్రభాతవార్త:



ప్రభుత్వ, ప్రైవేటు విద్య సంస్థలు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని న్యూ గొల్లగూడెం కిడ్స్ పార్క్ పాఠశాలలో గురువారం ఎనిమిదో తరగతిని కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. ప్రైవేటు విద్య సంస్థలు వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక సేవా దృక్పథంతో తమ విద్యా సంస్థలను కొనసాగించాలని సూచించారు. పట్టణంలోని కిడ్స్ పార్క్ పాఠశాల మెరుగైన విద్యను అందించి విద్యార్థుల భావిజీవితానికి బాటలు వేయాలని, ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం పట్టణంలో కిడ్స్ పార్క్ పాఠశాల స్థాపించి పేద విద్యార్థులకు విద్యను అందించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి అభినందించారి. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, యూసుఫ్, ధర్మరాజు, సత్యనారాయణ చారి, దుర్గ, నేరెళ్ల రమేష్, ముత్యాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల కోసం పోరాడిన యోధురాలు లక్ష్మీ

**- సంతాపం తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, జూన్ 19 – ప్రభాతవార్త:



నాడు సారా వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గోల్కొండ లక్ష్మీ(89) మరణం తీరని లోటు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం రుద్రంపూర్ పంచాయతీలో నివసించే గోల్కొండ లక్ష్మీ గత కొన్ని రోజులుగా సింగరేణి ప్రధాని ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందింది, విషయం తెలుసుకున్న శాసనసభ్యులు రుద్రంపూర్ లోని వారి నివాస గృహంలో ఆమె భౌతికయానికి పూల దండ వేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు, సిపిఐ పార్టీలో క్రియాశీలకంగా ఉండడమే కాకుండా మహిళా సమాఖ్య సభ్యురాలుగా మహిళా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిందని. ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటమే ఆమె అజెండాగా పనిచేశారని ఆయన అన్నారు నివాళులర్పించిన వారిలో సిపిఐ పార్టీ నాయకులు సాబీర్ పాషా, గనిగళ్ళ వీరస్వామి, వంగ వెంకట్, రమణమూర్తి, కొవ్వూరి రాజేశ్వరరావు, సందిరి గోపాల్, మైలా రాజేశ్వరరావు, ముంతాజ్, లక్ష్మి తదితరులు ఉన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కావాలి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూన్ 19 - ప్రభాతవార్త:**

రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల, పాలకవర్గాలకు జరగనున్న ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కావాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లోని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు రైతుల బాగోగుల కోసం ఒకే దఫా 2 లక్షల రుణమాఫీ, 12000 రూపాయలు రైతు భరోసా, రైతు బీమా, సన్నధాన్యం క్వింటాకు 500 రూపాయల బోనస్, ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు, సబ్సిడీ విత్తనాలు, వంటి చర్యలు చేపట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ ధరపై వంటగ్యాస్ పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తెల్ల రేషన్ కార్డుపై ఉచితంగా సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని గ్రామ గ్రామాన విస్తృతంగా తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, పంచాయతీ, మున్సిపల్, సొసైటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ, ఎల్డీఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, చింతా నాగరాజు, సందు ప్రభాకర్, కాపర్తి వెంకటాచారి, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, వాసు మల్ల సుందర్రావు, శనగ రామచందర్, మస్నా శ్రీనివాస్, షేక్ బాషా, డిష్ నాగేశ్వరరావు, షేక్ చాంద్ పాషా, ధారా చిరంజీవి, మాలోత్ కోటి నాయక్, పాకలపాటి రోశయ్య చౌదరి, బాలాజీ నాయక్, బండి నాగరాజు, అరిగే గోపి, సాంబయ్య, మీసా లింగయ్య తదితరులు పాల్గొన్నారు.






# దేశ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూన్ 19 - ప్రభాతవార్త:**



దేశ భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రజా నేత దేశ, ప్రతిపక్ష నేత ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పాల్వంచలో కొత్వాల ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. గురువారం పాల్వంచ పట్టణం పరిధి అయ్యప్ప నగర్ లోని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో రాహుల్ బర్త్ కేకును కొత్వాల కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిందాబాద్,సోనియా రాహుల్,ప్రియాంక ల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ ల వారసునిగా దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేలా కృషి చేస్తున్న రాహుల్ కు దేశంలోని అన్ని వర్గాల,మతాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారన్నారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేసే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరాదని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ, ఎల్డీఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, చింతా నాగరాజు, సందు ప్రభాకర్, కాపర్తి వెంకటాచారి, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, వాసు మల్ల సుందర్రావు, శనగ రామచందర్, మస్నా శ్రీనివాస్, షేక్ బాషా, డిష్ నాగేశ్వరరావు, షేక్ చాంద్ పాషా, ధారా చిరంజీవి, మాలోత్ కోటి నాయక్, పాకలపాటి రోశయ్య చౌదరి, బాలాజీ నాయక్, బండి నాగరాజు, అరిగే గోపి, సాంబయ్య, హమాలీ సంఘం నాయకులు మీసా లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో పెట్రోల్ బంకు నెలకొల్పడం అభినందనీయం

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**ములకలపల్లి, జూన్ 19 ప్రభాతవార్త :**



ఏజెన్సీలోని గ్రామీణ ప్రాంతాల్లో పెట్రోల్ బంకును నెలకొల్పడం అభినందనీయమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని జగన్నాధపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయి రత్న ఫిల్లింగ్ స్టేషన్ హెచ్పి పెట్రోల్బంకును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ ఈ ప్రాంతవాహనదారులకు అందుబాటులో ఉన్న పెట్రోల్బంకు ద్వారా పెట్రోల్, డీజిల్ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెట్రోల్బంకు ఏర్పాటుతో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బంక్ నిర్వాహకులు బొర్ర రాంబాబు,వివిద పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ములకలపల్లి, జూన్ 19 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్గాంధీ జన్మదిన వేడుకలను గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్రావు, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత రాహుల్ గాంధీ జన్మదిన కేక్ను కట్చేసి నాయకులకు పంచిపెట్టారు. దేశంలో 3వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశంలో దారిద్ర్యరేఖ దిగువ ఉన్న ప్రజల జీవనశైలిని మార్చాలని పేదరిక నిర్మూలన సమానత్వం కోసం రాహుల్ చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. దేశానికి భావి ప్రధాని రాహుల్గాంధీయే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సికెల్ సెల్ వ్యాదిపై ప్రజలకు అవగాహన

**- డాక్టర్ సంఘమిత్ర**

**ఆళ్లపల్లి జూన్ 19 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో సికెల్ సెల్ వ్యాధి పై వాటి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు సికెల్ సెల్ వ్యాధి ఒక జన్యుపరమైన వ్యాధి లాంటిదని ఆ వ్యాధి సంభవిస్తే రక్తహీనత రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తక్కువ అవటం రక్తకణాలు తక్కువడం కళ్లు పసుపు రంగులో మారడం వాళ్లంతా నొప్పులు కీళ్లనొప్పులు రావడం జరుగుతుందని శ్వాశతీసుకోవడం కూడా ఇబ్బంది గా ఉంటుందనిఈ వ్యాధి సంభవిస్తే అంటువ్యాధులు వస్తుంటాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది ఎచ్వి రమాదేవి, ఎల్ టీ పార్వతి, సావిత్రి, రమణ, సునిత, యాకూబీ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సహాయ ఉపకారణముల కోసం ధరఖాస్తుల ఆహ్వానం

**కొత్తగూడెం, జూన్ 19 - ప్రభాతవార్త:**

జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకారణంలో కొరకు అర్హులైన వారి నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవడానికి ఈ నెల 27 వరకు పొడిగించినట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి జేఎం స్వర్ణలత లెనిన్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు. రిట్రో ఫిట్టేడ్ మోటార్ వాహనాలు , బ్యాటరీ వీల్ చైర్లు మొబైల్ బిజినెస్ బ్యాటరీ వీల్ చైర్లు బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో హైబ్రిడ్ వీల్ చైర్ లాప్టాప్స్ ట్యాప్స్ , 5బి స్మార్ట్ ఫోన్ మరియు ట్రై సైకిల్ వీల్ చైర్లు వినికిడి యంత్రాలు కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు, అర్హతను అనుసరించి సహాయ ఉపకరణముల కొరకు ఈనెల 27లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చేసుకున్న దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని, ఇతర వివరముల కొరకు 63019 81960, 83310 06010 సంప్రదించాలని కోరారు.

# పీవీకేలో కార్మికులను కలిసిన బీసీ, ఓబీసీ నాయకులు

**రుద్రంపూర్, జూన్ 19 - ప్రభాతవార్త:**



బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య ఆధ్వర్యంలో మేనేజర్, పీవీకే5 గని కార్మికులను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమెరిశెట్టి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... సింగరేణి కంపెనీలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను సాధించుటకు ప్రతి కార్మికుడు తన వంతు కృషి చెయ్యాలని నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చెయ్యాలని అన్నారు. కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ పార్ టాన్ యూజీలో తగ్గించి ఉత్పత్తిని పెంచాలి అని కోరారు. కార్మికులు రక్షణతో బొగ్గు ఉత్పత్తి తియ్యాలి అని కోరారు. అదేవిధంగా కార్మికులకు 2024-2025 లో ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాలను మేనేజ్మెంట్ వెంటనే ప్రకటించాలి అని తెలిపారు, మైన్లో యాక్టింగ్ బేస్ట్ ప్రమోషన్స్లో బీసీ ఓబీసీ కార్మికులకు 42శాతం వాటా కల్పిస్తూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలి అని కోరారు. అనంతరం గని కార్మికులను కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి బీసీ ఓబీసీ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని మేనేజ్మెంట్ దృష్టి తీసుకువెళ్ళి పరిష్కరించే దిశగా పోరాడుతాం అని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి,రమేష్, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేంద్రబాబు, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఏరియా బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య, బీసీ ఓబీసీ నాయకులు ఎస్.నాగేశ్వరరావు, విజయగిరి శ్రీనివాస్, ఈశ్వరయ్య, ఏ.రామకృష్ణ, మహేష్, సాంబమూర్తి, కుసానా నరేందర్, కమల్, ఐ.శంకర్, వి.సాంబమూర్తి, ఎస్.శ్రీనివాస్, వై.శ్రీనివాస్, ఎస్.సంపత్, పివికె 5 గని కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక తనిఖీలు చేయాలి

**- లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాదరావు**

**బోనకల్, ప్రభాతవార్త :**

సరిహద్దు ప్రాంతాల నుండి జరిగే అక్రమ రవాణాను నియంత్రించేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాదరావు ఆదేశించారు. బోనకల్లు పోలీస్ స్టేషన్ ను గురువారం ఆయన సందర్శించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, ఫంక్షనల్ వర్టికల్స్, 5ఎస్ అమలు, ఎచ్ ఆర్ ఎమ్ ఎస్, కేసుల్లో వున్న వాహనాలను పరిశీలించారు. రిసెప్షన్ , పిటీషన్ విచారణలకు సంబంధించి ఎస్సై పొదిలి వెంకన్న,సిబ్బందితో మాట్లాడారు. ప్రోటోకాల్ , బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను,



కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

## ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ...

**- చికిత్సా శిబిరములు కరపత్రాలు, బ్యానర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**కొత్తగూడెం, జూన్ 19 – ప్రభాతవార్త:**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్, వికాస తరంగిణి భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎవ వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వారి సహకారంతో ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్సా శిబిరములు నిర్వహించబడుచున్నవి.ఈ ఆరోగ్య శిబిరముల గురించి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తన కార్యాలయంలో కరపత్రములు, బ్యానర్లు గురువారం విడుదల చేసినారు. ఈ ఆరోగ్య శిబిరము భద్రాచలంలోని మారుతి నర్సింగ్ నర్సింగ్ కాలేజి, భద్రాచలంలో ఈ నెల 29వ తేదీ ఆదివారం, 30వ తేదీ సోమవారం దుమ్ముగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించబడునని తెలిపినారు.ఈ శిబిరములో కేన్సర్ లక్షణాలు గల వారికి ప్రఖ్యాతి చెందిన కేన్సర్ వ్యాధి చికిత్సలో నిపుణులైన యంఎన్ జె కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ 1000 పడకల ఆసుపత్రి బృందముతో పాటు భద్రాచలంకు చెందిన స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ జయభారతి, సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ యం. మధుమోహన్ రెడ్డి నిపుణులైన వైద్యులచే




నిర్వహించబడును.ఈ శిబిరములో ఉచితంగా పరీక్షలు చేసి ఆరోగ్యశ్రీ ఉన్న వారికి ఆ పథకం ద్వారా ఉచితంగా వైద్య సేవలందించబడునని, ఈ శిబిరం నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారం, సలహాతో నిర్వహించబడుతుందని రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ డా ఎస్.ఎల్.కాంతారావు వారికి ధన్యవాదాలు తెలిపినారు.ఈ సదాకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగపర్చుకొనగలరని రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు, వై. సూర్యనారాయణ, ఎ.జగదీష్, బి. రాజారెడ్డి, డాక్టర్ బి. సుబ్బరాజు, డా యం.మోహన్రావు, వి.కామేశ్వరరావు, డాక్టర్ జీవివి సుదర్శన్ రావు, గట్టు వెంకటాచారి, డాక్టర్ పి. రాజశేఖర్, లయన్ కమలా రాజశేఖర్, పాకాల దుర్గా ప్రసాద్, డా భాను ప్రసాద్ తదితరులు కోరినారు.

## వైద్య సిబ్బంది సేవలకు ప్రశంసలు...

**- మరింత అంకితభావంతో పనిచేయాలి**

**- వైద్య విధాన పరిషత్ సిబ్బందిని అభినందన**

**- పాల్గొన్న రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**

**పాల్వంచ, జూన్ 19 – ప్రభాతవార్త:**

జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి సిబ్బంది అద్భుతంగా సేవలను అందిస్తున్నారని రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డా అజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. మారుమూల ప్రాంతాలైన కూడా అంకిత భావం తో పని చేసి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని వారి సేవలను కొనియాడారు. గురువారం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డా అజయ్ కుమార్ ఆసుపాత్రులలో అన్ని వార్డులను,ఓపి రూమ్స్, దయాలసిస్ వార్డ్, ఆపరేషన్ థియేటర్,ఫార్మసి స్టోర్ లను చూసి రోగులతో ఆసుపత్రిలో అందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు.యాభై పడకల ఆసుపత్రి అయినప్పటికీ వంద పడకల ఆసుపత్రి స్థాయి లో సేవలందిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్వంచ



పట్టణం లో ఒక ఫంక్షన్ హాల్ లో జిల్లాలోని భద్రాచలం,చర్ల,అశ్వారావుపేట , బుర్గంపాడు , మణుగూరు,ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉత్తమ సేవలందించిన వైద్య సిబ్బంది కి ప్రశంస పత్రాలు అందించారు. ముందుగా చికిత్స పొంది ఆరోగ్యంగా ఉన్న వారి నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సిబ్బంది మరింత బాధ్యతగా అంకిత భావం తో రోగులకు సేవ చేయాలని పిలుపిచ్చారు.జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్ర మైనది అని ఆ వృత్తి లో వైద్య సిబ్బంది కు మాత్రమే ప్రాణాలు నిలబెట్టే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా సేవలు అందించాలన్నారు. జిల్లాలోని అన్ని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో సూపరింటెంట్లు,ఇతర వైద్య సిబ్బంది చాలా కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డా రవి బాబు,జిల్లాలోని వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్ లు,నర్సింగ్ ,పారామెడికల్ ,సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి ఆర్థికంగా ఎదగాలి

**- ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- కామేపల్లి ఏవో బి.తారా దేవి**

**కామేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రామానికి చెందిన రైతు ధరావత్ బాలు నాయక్ 9 ఎకరాల వ్యవసా య క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మొక్కలను గురువారం నాటారు.ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ సాగు,లాభా లు,ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల గురించి రైతులకు మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి అవగాహన కల్పించారు.అత్యధిక వంట నూనె దిగుబడినిచ్చే పంటల లో



ప్రధానమైనదని,వంట నూనెతో పాటు కాస్మోటిక్స్ ఆహార పరిశ్రమలలో విరివిగా ఉపయోగపడుతుందని తెలిపారు.దీంతో ఆయిల్ ఫామ్ కు మార్కెట్లో అధిక డిమాండ్ ఉందని ,రైతులు ఆయిల్ సాగిన చేపట్టి ఆర్థికంగా ఎదగాలని కోరారు. ప్రస్తుతం భారతదేశం ఆయిల్ ఫామ్ ను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుందని ఈ డిమాండ్ దృష్టిలో ఉంచుకొ ని ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును పెంచేందుకు రైతులకు సబ్సిడీ అందించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు ప్రయోజ నాలు తక్కువ కూలీల అవసరం చీడపీడల తాకిడి తక్కువ , కోతుల బెడద దొంగల భయం లేకుండా వరదలు అతివృష్టి,అనావృష్టి వచ్చిన పంటలకు నష్టం జరగదని నిర్దిష్టమైన స్థిరమైన రాబడి పొందవచ్చని అంతేగా క పత్తి ,మొక్కజొన్న ,పెసర , కూరగాయలను అంతర పంటగా సాగుచేసి ఆదాయం పొందవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముచ్చర్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి జి.దీపక్ రెడ్డి,ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి,రైతులు ధరావ త్ బాలునాయక్, ధారావత్ వీరన్న, జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలి

**బోనకల్, ప్రభాతవార్త :**



విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలోనే చేర్పించాలని, నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల సారథి చాపలమడుగు కోటేశ్వరరావు కళాజాత బృందంతో గురువారం బోనకల్ ఉన్నత పాఠశాలలో బడిబాట కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ దామాల పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులతో కూడిన సౌకర్యాలు కల్పించామని, ప్రైవేట్ పాఠశాలలు వద్దు..ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అన్నారు. ప్రభుత్వం విద్య పై ప్రత్యేక దృష్టి సారించిందని, ఉపాధ్యాయులు దానికి అనుగుణంగా బోధనలు చేసి విద్యా ప్రమాణాలు పెంచాలన్నారు. ఇప్పటికే విద్యార్థులకు పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం గోపీచంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జానకిపురం ఉన్నత పాఠశాలలో క్రీడా పాఠశాలల ప్రవేశం కోరే విద్యార్థులకు సంబంధించి మండల స్థాయిలో ముగ్గురిని ఎంపిక చేసి జిల్లాకు పంపించినట్లు ఆయన తెలిపారు.



## డైరీఫామ్‌ను ప్రోత్సహించాలి

**ప్రభాతవార్త ముదిగొండ:**



డైరీ ఫామ్ పాల ఉత్పత్తి కోసం రైతులను ప్రోత్సహించాలని,ఆసక్తి ఉన్న ప్రతి రైతుకు రుణం అందించాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో వెంకటఆదిత్య అన్నారు. ముదిగొండ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన సొసైటీ కార్యాలయాన్ని చైర్మన్ తుపాకుల యలగొండ స్వామితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలతో పాటు, పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు గేదెల కోసం రుణాలను అందజేయాలన్నారు. డైరీ ఫామ్ పాల ఉత్పత్తి ని ప్రోత్సహించడం ద్వారా సంస్థ కు ఆయాదాయం చేకూరుతుందన్నారు. అవసరమైన రుణాలు అందించేందు బ్యాంకు సహకరిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ బట్టు పురుషోత్తం,బ్యాంకు డిజియం ఉద్యశ్రీ,బ్యాంకు మేనేజర్లు అలెఖ్య,మధులిక, సీఈఓ వెంకటరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియా వ్యాధి ప్రాణాంతకమైనది కాదు

**-వ్యాధి గ్రస్తులకు వైద్యాధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**-ఈ వ్యాధి నిర్మూలనలో మన జిల్లాకు దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో మంచి గుర్తింపు**

**-ఎమ్మెల్యే డా.తెల్లం, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

సికిల్ సెల్ అనీమియా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి గిరిజన గూడెంలలోని గిరిజన పిల్లలకు ఎక్కువగా వారసత్వంగా సంక్రమిస్తుందని వ్యాధి లక్షణాలు సంక్రమించిన పిల్లలనుంచి పెద్దల వరకు త్వరగా గుర్తించి సరైన వైద్య చికిత్సలు తీసుకుంటే వెంటనే నయమైపోతుందని, అందుకు ఏజెన్సీ ఏరియాలో పనిచేయుచున్న వైద్య సిబ్బంది ప్రత్యేక బాధ్యతలను తీసుకొని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ అనిమియా దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఇతర శాఖల అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా వ్యాధి ప్రాణాంతకమైనది కాదని, ఈ వ్యాధి జన్యుపరంగా కాకుండా తల్లిదండ్రుల నుండి



సంక్రమిస్తుందని ముఖ్యంగా మన శరీరంలో ఎర్ర రక్త కణాలు 120 రోజులకి నశించి తిరిగి కొత్త రక్త కణాలు వస్తుంటాయని,ఈ వ్యాధి సోకిన వారికి 20 రోజులలోనే ఎర్ర రక్త కణాలు నశించి మన శరీరానికి అంతా పాకిపోయి రక్తహీనత, విపరీతమైన నొప్పి, చేతులు కాళ్ల వాపు, ఇన్ఫెక్షన్లు రావడం, పెరుగుదలలో జాప్యం జరగడం, దృష్టి సమస్యలు, అవయవ నష్టం, అంధత్వం, తీవ్రమైన ఛాతినొప్పి గుండె జబ్బులు, అల్సర్ వంటి వ్యాధులు సంభవిస్తాయని, త్వరగా గుర్తించి సరైన చికిత్సలు చేసుకుంటే ఎటువంటి వ్యాధులు దరి చేరవని అన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ముందుగా సికిల్ సెల్ అనీమియ టెస్టింగులు చేయించుకోవాలని ,పొరపాటున వ్యాధి లక్షణాలు కనిపిస్తే సరైన వైద్యం తీసుకుంటే పుట్టే బిడ్డ ఆరోగ్యవంతులుగా పుడతారని అన్నారు. ఐటీడీఏ పీవో మరియు వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గిరిజనుల ఆరోగ్య విషయంపై ఎంతో శ్రద్ధ తీసుకొని కష్టపడి పని చేస్తున్నందున మన జిల్లాకు భారత దేశంలో రికార్డు స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పీహెచ్సీలలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి నందుకు పిహెచ్సిల ఘనత రాష్ట్రస్థాయిలో మంచి పేరు వచ్చిందని, ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలుపుతూ ఇదే స్ఫూర్తితో ఆదివాసి గిరిజన గ్రామాలలో ఈ వ్యాధి గురించి ఎక్కువగా గిరిజనులకు అవగాహన కల్పించి తప్పనిసరిగా సికిల్ సెల్ అనీమియ టెస్టింగులు చేయించుకునే విధంగా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉండే గిరిజనులు ఎక్కువ శాతం మూఢనమ్మకాలను నమ్మి సరైన వైద్యం చేయించుకోలేరని వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని పీహెచ్సీలలో, సబ్ సెంటర్లలో, అంగన్వాడి సెంటర్లలో, పాఠశాలల్లో ముఖ్యమైన కూడళ్లలో సికిల్ సెల్ అనీమియా టెస్టింగ్ లు క్యాంపులు ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా టెస్టింగులు చేయించుకొని వ్యాధి లక్షణాలు ఉంటే సరైన చికిత్సలు తీసుకోవాలని ఆయన అన్నారు. నంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన పిల్లల కొరకు ఈ యొక్క కార్యక్రమం ప్రత్యేకంగా రూపొందించబడినదని, జూలై 2023 నుండి ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, 2047 సంవత్సరం నాటికి ట్రైబల్ ఏరియాలోని గిరిజనులకు ఎటువంటి వ్యాధులు సోకకుండా ముఖ్యంగా సికిల్ సెల్ అనిమియ వ్యాధిని పారదోలడానికి ఈ మహత్తర కార్యాన్ని చేపట్టడం జరిగిందని, అదేవిధంగా 17 రాష్ట్రాల్లో ప్రభావితం అయిన ఈ వ్యాధిని నామరూపం లేకుండా చేయడానికి ముఖ్యంగా 0 నుండి ఆయన 40 సంవత్సరాలు లోపు ప్రజలకు ముఖ్యంగా గిరిజనులకు స్క్రీనింగ్ టెస్టులు చేయించాలని అన్నారు. ఆదివాసి గిరిజన గూడెంలలో అపరిశుభ్రత వలన దోమలు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి గిరిజన గ్రామంలో దోమల మందు పిచికారి చేయాలని, అలాగే మంచినీరు సరిగా లభ్యం గాని గ్రామాల వారికి తప్పకుండా ఈ వ్యాధి సంక్రమిస్తుందని, అటువంటి చోట స్వచ్ఛమైన మంచినీరు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, ఈ వ్యాధి గురించి గిరిజనులకు అవగాహన కల్పించి తప్పనిసరిగా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా క్యాంపులు నిర్వహించి ప్రతి ఒక్కరికి స్కానింగ్ టెస్ట్ లు నిర్వహించాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో, ఈఎంఆర్ఎస్, గురుకుల పాఠశాలలో, జిల్లా పరిషత్ పాఠశాలల్లో, అంగన్వాడి స్కూల్ లలో, చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా మీ తల్లిదండ్రులకు మరియు మీ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కలిగించి సికిల్ సెల్ అనీమియా టెస్టులు చేయించుకునే విధంగా చూడాలని అన్నారు. కావున అధికారులు,అనధికారులు విద్యార్థిని విద్యార్థులు అందరూ వైద్యశాఖ సిబ్బందికి సహకారం అందించి సికిల్ సెల్ అనీమియా వ్యాధి దరిచేరకుండా చూడాలని ఆయన అన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి అనేది హిమోగ్లోబిన్ చేసే రుగ్మతల యొక్క సమూహమని, హిమోగ్లోబిన్ శరీరంలోని వివిధ కణాలకు ఆక్సిజన్ సరఫరా చేయడంలో బాధ్యత వహిస్తుందని, అసాధారణమైన హిమోగ్లోబిన్ మొలిక్యుల్స్ అణువుల వలన వారసత్వంగా సంక్రమించే ఒక రుగ్మత అని, ఇది ఎర్ర రక్త కణాలను కొడవలి లేదా చంద్రవంక ఆకారంలోకి మారుస్తుందని, సికిల్ కణాలు వొంగే గుణాన్ని తక్కువగా కలిగి ఉంటాయని అందువలన చిన్న రక్తనాళాల గుండా వెళుతున్నప్పుడు అవి పగిలిపోయి విచ్ఛిన్నమైపోతాయని, దీని ఫలితంగా ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గి రక్తహీనతకు దారితీస్తుందని ఆయన అన్నారు. ఈ వ్యాధి సంక్రమించకుండా ఉండాలంటే ప్రతి రోజు క్రమం తప్పకుండా నీటిని పుష్కలంగా తాగాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, హిమోగ్లోబిన్ కు మేలు చేసే పండ్లను ఎక్కువ శాతం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని అన్నారు. ఈ విధంగా జాగ్రత్తలు పాటిస్తే ఎటువంటి రోగాలు దరి చేరవని ఆయన అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి గురించి ముందస్తు చర్యలు చేపట్టడానికి 130 గ్రామపంచాయతీలలో క్యాంపులు నిర్వహించి ప్రతి ఒక్కరికి టెస్టింగ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నామని, గిరిజన గ్రామాలలో ఉండే గిరిజన యూత్ యువకులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల సహకారముతో ప్రతి గిరిజన గ్రామంలో అవగాహన కల్పించి అందరికీ సికిల్ సెల్ అనీమియా టెస్టులు నిర్వహించి భవిష్యత్తులో గిరిజన కుటుంబాలలో ఎవరికీ ఈ వ్యాధులు సంక్రమించకుండా మా వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో భాస్కర్,ఏసీఎంవో రమణయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, ఏడిఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య, సికిల్ సెల్ ప్రోగ్రాం అధికారి మధుకర్, ఆర్ ఎం ఓ రాజశేఖర్ మరియు ఇతర శాఖల అధికారులు వైద్య సిబ్బంది నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు బంగారుహారం బహూకరణ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి హైద్రాబాద్‌కు చెందిన ఎం.కృష్ణచైతన్య, రాజ్యలక్ష్మి దంపతులు బంగారు హారాన్ని బహూకరించారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్ధం విచ్చేసిన వీరు ఈ హారాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. ఈ హారం విలువ రూ.4,98,520లుగా వెల్లడించారు.



## ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స శిబిరాల కరపత్రాలు, బ్యానర్ ఆవిష్కరణ

**-ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్), మారుతీ నర్సింగ్ కాలేజ్, లయన్స్‌క్లబ్, వికాస తరంగిణి భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వారి సహకారంతో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స శిబిరాలు నిర్వహించ తలపెట్టారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను, బ్యానర్‌లను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఐఆర్‌సీఎస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ ... ఈ నెల 29న భద్రాచలంలోని మారుతీ నర్సింగ్ కళాశాల నందు, ఈ నెల 30వ తేదీన దుమ్ముగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించబడునని తెలిపారు. ఈ శిబిరంలో క్యాన్సర్ లక్షణాలు గల వారికి ప్రఖ్యాతి చెందిన క్యాన్సర్ వ్యాధి చికిత్సలో నిపుణులైన యంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి హైద్రాబాద్ 1000 పడకల ఆసుపత్రి వారి బృందంతో పాటు భద్రాచలంకు చెందిన స్త్రీల వైద్య నిపుణురాలు డా.వీ.జయభారతి, సర్జికల్ అంకాలజిస్టు డా.ఎం.మధుమోహన్‌రెడ్డి వైద్యులచే నిర్వహించబడునని తెలియజేశారు. ఈ శిబిరంలో ఉచితంగా పరీక్షలు చేసి ఆరోగ్యశ్రీ ఉన్న వారికి ఆ పథకం ద్వారా ఉచితంగా వైద్య సేవలందించబడునని, ఈ శిబిరం జిల్లా కలెక్టర్ సహకారం, సలహాలతో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు వై.సూర్యనారాయణ, ఏ.జగదీష్, బీ.రాజారెడ్డి, డా.బీ.సుబ్బరాజు, డా.ఎం.మోహన్‌రావు, వీ.కామేశ్వరరావు, డా.జీ.వీ.వీ.సుదర్శన్‌రావు, గట్టు వెంకటాచారి, డా.పీ.రాజశేఖర్, లయన్ కమలా రాజశేఖర్, పాకాల దుర్గాప్రసాద్, డా.భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల వద్ద నుంచి విస్తృతంగా కేంద్ర ప్రభుత్వ పథకాల కొరకు అర్జీలు స్వీకరణ

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దార్తి అబాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన క్యాంపులు ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలో 10 మండలాలలో 11 గ్రామాలలో క్యాంపులు నిర్వహించి సంబంధిత అధికారుల ద్వారా గ్రామసభలలో గిరిజనులు వివిధ పథకాలకు నమోదు సంబంధించిన కార్డుల రిపోర్టు అధికారుల ద్వారా తెప్పించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఏజెన్సీ ఏరియా పరిధిలోని మండలాలు బూర్గంపాడు,చర్ల, పాల్వంచ, అన్నపురెడ్డిపల్లి, అశ్వారావుపేట, చంద్రుగొండ, దమ్మపేట, ములకలపల్లి, పినపాక, సుజాతనగర్, మండలాలలో గ్రామపంచాయతీ, ఎంపీపీ పాఠశాలలో,11 సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఈ సదస్సులకు 2008 మంది గిరిజనులు పీఎం కిసాన్, ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు,



జన్ధన్, కులం సర్టిఫికెట్లు, ఎన్ఆర్ఈజీఎస్ కార్డుల కోసం పేర్లు నమోదు చేసుకోగా,854 మందికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, తాసిల్దారులు, మరియు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, పంచాయతీ సెక్రటరీలు మీసేవ సెంటర్ ప్రతినిధుల ద్వారా రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేయించడం జరిగిందని ఆయన అన్నారు.

## మహిళ సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం...

### - రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

మహిళల అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు తెలిపారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూసేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తోడ్పాటు నిస్తుందని అన్నారు. ఆనాది నుండి కాంగ్రెస్ మహిళా సంక్షేమానికే ప్రాధాన్యత నిస్తుందని అన్నారు.అనంతరం జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వంతో లో మహిళలు ధైర్యంగా ఆత్మగౌరవంతో బతకవచ్చని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలపై ఎన్నో దాడులు అవమానాలు చూసామని అన్నారు. మహిళా పేరు మీదనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదినాన్ని



పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, జై బాపు ,జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించినారు. అదే విధంగా ఖమ్మం నగరంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్త గుంటి భవాని ఇంటి దగ్గర సన్న బియ్యంతో అన్నం వండి తిన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుంపా రూప, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాను, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి కుమారి, కొత్తగూడెం భద్రాద్రి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న , దామా స్వరూప,బిక్కసాని స్వరూప, దేవత్ దివ్య, కొత్తపల్లి పుష్ప, ఊరుకొండ చంద్రిక,అన్నపూర్ణ, కె సుగుణ, సుగుణ, ప్రతిభారెడ్డి, లక్ష్మీ, నీలవేణి, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.




# దేశ సంరక్షణతో తన వంతు ముద్ర వేసిన ప్రధాని మోడీ

**పెనుబల్లి, జూన్ 19, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బొర్రా నరసింహా రావు అధ్యక్షతన గురువారం వికసిత భారత్ సంకల్పసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ ఈ 11 సంవత్సరాల అమృత కాలంలో నరేంద్ర మోడీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ దేశ సంరక్షణతో తన వంతు ముద్రను వేశారని, పటిష్టమైన రక్షణ వ్యవస్థ కోసం అధిక నిధులను కేటాయించడమే కాక సరిహద్దుల్లో ప్రధాని అనేకసార్లు సైనికులతో కలిసి దీపావళి వంటి సంబరాలు జరుపుకుంటూ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. నేడు భారత్ వైపు శత్రు దేశాలు కన్నెత్తి చూడాలంటేనే భయపడే విధంగా, ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారిన పాకిస్తాన్ పై సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ పేరుతో ఉగ్రముకల స్థావరాలను ధ్వంసం చేసి ప్రపంచం ముందు పాకిస్తాన్ అసలు రంగును బయటపెట్టారన్నారు. భారత సైనికుల జోలికి గాని, భారత పౌరుల జోలికి గాని వస్తే ఏమవుతుందో ఆపరేషన్ సింధూర్ పేరుతో నిరూపించారు. ఇక భారతదేశాన్ని మేకిన్ ఇండియా పేరుతో స్వదేశీ వస్తు ఉత్పత్తిలో అగ్రగామిగా నిలబెడుతూ ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేసింది అన్నారు, ఈ 11 సంవత్సరాల్లో ప్రపంచంలో మరే దేశంలో లేనంతగా డిజిటల్ లావాదేవీలు విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చాయన్నారు. ఢిల్లీ నుండి గల్లీ వరకు ప్రతి పౌరునికి అభివృద్ధి ఫలాలు అందించడంలో మోదీ సర్కార్ ముందుందని అన్నారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ, డాక్టర్ శ్యామా ప్రకాష్ ముఖర్జీ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని అంత్యోదయ సిద్ధాంతం అమలుపరుస్తూ డిబిటి వంటి విధానాలను అనేక ప్రభుత్వ పథకాల్లో ప్రవేశపెట్టి చిట్టచివరి నిరుపేదకు కూడా ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేశారన్నారు. 10 కోట్లకు పైగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను ఇచ్చి నిరుపేద మాతృమూర్తుల ఆనందానికి కారణమయ్యారన్నారు. ఇలా ఎన్నెన్నో



పథకాలను ప్రవేశ పెడుతూ దేశ సర్వోన్నత స్థితికి తీసుకువెళ్లేందుకు వికసితభారత్ లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ అహర్నిశలు పాటుపడుతుందని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టి ప్రజా రంజక పాలన అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లి వారి అసమర్థ పాలనను ఎండగట్టాలన్నారు. కేంద్ర పథకాల పేర్లను బయట పెట్టకుండా కేంద్రం ఇచ్చే అనేక పథకాలు మావే అంటూ లేని గొప్పలు చెప్పుకొస్తున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పే రోజులు దగ్గరకు వచ్చాయని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు భారతీయ జనతా పార్టీని ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిది పడిగల మధుసూదన్ రావు, మండల ప్రధాన కార్యదర్శిలు ఒరుగంటి రాము, గాయం నాగరాజు, మండల కార్యదర్శి మండలం శివకృష్ణ, కోట సుధాకర్, ఉపాధ్యక్షులు కొనకాల వెంకట స్వామి, ఓ బి సి మోర్చా అధ్యక్షులు చెక్కిలల మంగేశ్వర రావు, ఎస్ సి మోర్చా అధ్యక్షులు పేర్ల మహేష్, గిరిజన మోర్చా కెలోతు మహేష్, మహిళా మోర్చా గూగులోత్ తిరుపతమ్మ, యువమోర్చ రామారావు, సోషల్ మీడియా మండల కన్వీనర్ కాటినీ శివ కృష్ణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన సిద్ధాంతాలు అభివృద్ధిని దూరం చేస్తాయి

### - కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో సీఐ వెంకటేశ్వరరావు

### - ఆదివాసీ యువతకు విద్య, క్రీడా సామాగ్రి పంపిణీ

**కరకగూడెం, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏడూల్లా బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు, ఆధ్వర్యంలో మండలంలోని నిమ్మగూడెం, నీలాద్రిపేట గండి గుత్తి కోయ వలస ఆదివాసీ గ్రామాల్లో పోలీసుల కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివాసీ యువతకు వాలీబాల్ కిట్లు,చిన్నారులకు చదువుకునేందుకు పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..మావోయిస్టులు కాలం



చెల్లిన సిద్ధాంతాలు ప్రజలను అభివృద్ధి నుండి దూరం చేస్తున్నాయని,యువత ప్రభుత్వానికి సహకరిస్తూ విద్య,శ్రమద్వారా ఉన్నత స్థానాలను చేరుకోవాలన్నారు.మావోయిస్టులకు సహకరించడం వల్ల కేసులు,జైలు శిక్షలు రావచ్చని హెచ్చరించారు.ప్రజలు చట్టబద్ధంగా జీవించి, అసాంఘీక శక్తులకు తలొగ్గకుండ అభివృద్ధి దిశగా పయనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడుల్ల బయ్యారం మరియు స్థానిక పోలీసులు, స్పెషల్ పార్టీ టీజీఎస్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న నిరుపయోగంగా ఉన్న వస్తువులకు వేలంపాట

**కొత్తగూడెం క్రైం, జూన్ 19 - ప్రభాతవార్త:**

జిల్లా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలకు సంబందించి నిరూపయోగంగా ఉన్న వస్తువులను 26వ తేదీ గురువారం నాడు ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో బహిరంగ వేలం పాట ద్వారా విక్రయించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ వేలంపాటలో కంప్యూటర్ మానిటర్లు, సీపీయూలు, కీబోర్డులు, మోస్లు, యూపీఎస్‌లు ,ట్యాబ్ లు, యాపిల్ ఐ ప్యాడ్ లు, ఇన్వర్టర్, ఇన్వర్టర్ బ్యాటరీలు, డ్రాగన్ లైట్లు,టార్చ్ లైట్లు, క్లోత్ టెంట్లు,టేబుళ్లు, కుర్చీలు,బీరువాలతో పాటు ఇతర ఫర్నిచర్ సామాగ్రిని, ఇతర వస్తువులకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి వేలంపాట నందు ఆసక్తి గల వ్యక్తులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డుతో పాటు ఒక జిరాక్స్ కాపీ తీసుకొని ఆర్ఎఐ అడ్మిన్ షేక్ లాల్ బాబు గారిని (8712682143) సంప్రదించగలరని తెలియజేసారు.

## నగరంలో ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు

### - ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు

**క్రైమ్ ఖమ్మం జూన్ 19 ప్రభాతవార్త:**



నగరంలో పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకొని ఫుట్ పాత్ ఆక్రమణ తొలగింపు శ్రీకారం చుట్టారు, గురువారం నగర ట్రాఫిక్ బాణాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో చర్యలకు ఉపక్రమించారు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా పలు కీలక రహదారులను గుర్తించారు, ప్రధానంగా పాదచారులకు అసౌకర్యం కలిగించే విధంగా ఫుట్పాతులపై ఏర్పాటు చేసిన ఆక్రమణ ల మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు, నగరంలోని కమాన్ బజార్ కస్పా బజార్ ,పాత బస్టాండ్ ప్రాంతాల్లో కిలోమీటర్ల కొద్దీ ఫుట్పాత్ల మీద చిరు వ్యాపారాలు కొనసాగుతున్నాయి, వాహనదారులకు నడకదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయితోపుడు బండ్లు, టీ స్టాల్, టిఫిన్ సెంటర్లో, పండ్ల వ్యాపారులు రోడ్ల ఆక్రమించి వ్యాపారాలుచేస్తున్నారు, ఇలాంటి సందు గొందుల్లో వాహనాలు పార్కింగ్ చేయడంతో ప్రజలకు వాహనదారులకు అవరోధంఏర్పడు తుంది, ఈ రహదారులను దృష్టిలో పెట్టుకొని వారికి అవగాహన కల్పించారు, ఎవరైనా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సజావుగా ఆయా ప్రాంతాల్లో వ్యాపారులు వ్యాపారం చేసుకో వచ్చనీ పోలీసులకు సహకరించాలని సూచించారు.

## డిసిసిలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో లోక్ సభ పక్షనేత ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. దేశం కోసం తన నానమ్మ ని పోగొట్టుకున్నాడని కానీ ఆ నానమ్మ నుండి వొచ్చిన ధైర్యాన్ని కోల్పోలేదు అన్నారు . దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ భవిష్యత్తులో దేశ ప్రధాని కావాలని వారు ఆకాంక్షించారు. వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఐఎన్ టి యు సి, యూత్ కాంగ్రెస్,సేవాదళ్, మైనారిటీ, ఓబీసీ సెల్ అధ్యక్షులు , కొత్తా సీతారాములు, వేజండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్,మిక్కిలినేని నరేంద్ర, కార్పొరేటర్లు. తదితరులు పాల్గొన్నారు.



# డ్యూటీలకు హాజరయ్యే సమయాల్లో ట్రైన్ వేళలు మార్పుచేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కార్మికులు విధులకు హాజరయ్యే సమయాల్లో కేసీహెచ్‌పీ బొగ్గులోడింగ్ పాయింట్ నుంచి బయలుదేరే ట్రైన్ సమయవేళల్లో మార్పులు చేయాలని ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆయన గురువారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రధానంగా పీవీకాలనీ, బాంబేకాలని ఏరియాల నుంచి ఫస్ట్‌షిఫ్ట్, సెకండ్ షిఫ్ట్ డ్యూటీలకు వచ్చే సమయాల్లో కేసీహెచ్‌పీ బొగ్గులోడింగ్ పాయింట్ నుంచి ట్రైన్లు బయలుదేరుతుండడంతో విధులకు హాజరయ్యే కార్మికులకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. సకాలంలో డ్యూటీలకు హాజరుకాలేకపోతున్నారని అన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రత్యేకచొరవతో ట్రైన్ సమయాల్లో మార్పులు చేయాలని ఆయన కోరారు.






# ఈ నెల 23న అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో ధర్నాలు

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19 :

ఈ నెల 23న అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీ ఆఫీసుల ముందు ధర్నా నిర్వహించి గ్రామకార్యదర్శులకు గ్రామాల సమస్యలపై వినతిపత్రం అందజేయాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే అన్ని గ్రామపంచాయతీల్లో పెద్దఎత్తున సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, అన్నిరకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, పెద్దఎత్తున బీఆర్ఎస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.



# ఉచిత నోటు పుస్తకాల పంపిణీ

పినపాక ప్రభాతవార్త, జూన్ 19:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను అందిస్తున్న నేపథ్యంలో మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలను గురువారం మండల విద్యాధికారి కొమరం నాగయ్య పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌చెక్కులు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.2లక్షల 30వేల విలువగల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్‌రెడ్డి, కూచిపూడి బాబు, శివసైదులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకమిటీలో సమన్యాయం జరగాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19 :



ఇందిరమ్మ ఇండ్లకమిటీలో స్థానికులకు ప్రాధాన్యతనివ్వాలని, ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సమంగా న్యాయం జరగాలని కోరుతూ ఎంసీపీఐయూ పార్టీ నాయకులు మేకల మోహన్‌రావు ఆధ్వర్యంలో గురువారం మణుగూరు మున్సిపల్‌కమిషనర్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- సంబురాలు చేసుకున్న మండల కాంగ్రెస్ శ్రేణులు**

కరకగూడెం, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, బావి భారత ప్రధాని అగ్రనేత పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతదేశంలో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వాలకు పార్టీలకు బుద్ధి చెప్పడం కోసం పేద ప్రజల కష్టసుఖాలను తెలుసుకోవడం కోసం భారత్ జోడో యాత్ర ప్రారంభించి 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేసి దేశ ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపించిన ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. రాహుల్ గాంధీ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయకులు పోలేబోయిన తిరుపతయ్య, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల నాయకులు పూజారి వెంకన్న, వగలబోయిన శ్రీను, దంచనాల రాజేంద్రప్రసాద్, గాంధర్ల రామనాథం, గోగు కిరణ్ కుమార్, మేడి శ్రీను, అశ్వపునిస, పోలేబోయిన సుజాత పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు గురువారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బర్త్‌డే కేక్ కట్‌చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్‌రెడ్డి, కూచిపూడి బాబు, శివసైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సికిల్‌సెల్ దినోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ సికిల్‌సెల్ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సికిల్‌సెల్ యొక్క వ్యాప్తి, నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిషాంత్‌రావు పాల్గొని మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు సికిల్‌సెల్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. 2047 నాటికి సికిల్‌సెల్ రక్తహీనతను తొలగించడానికి అందరం కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, సూపర్వైజర్లు సత్తెమ్మ, జానకీ, స్వరూప, అనసూయ, రాంప్రసాద్, కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్తి ఆబా జనభాగిదారి అభియాన్ సాట్యూరేషన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పినపాక ప్రభాతవార్త, జూన్ 19:



మండల పరిధిలోని టీ కొత్తగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నేడు జరగనున్న ధర్తి ఆబా జనభాగిదారి అభియాన్ సాట్యూరేషన్ క్యాంప్ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ క్యాంప్ లో ప్రజలు పాల్గొని ఆధార్ నమోదు / సవరణలు, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా కార్డు నమోదు, కిసాన్ క్రెడిట్ కార్డు, జన్ ధన్ అకౌంట్ ఓపెనింగ్, కుల ధృవీకరణ పత్రాలు, కిసాన్ సమ్మాన్ నిధి యోజన రిజిస్ట్రేషన్ / సవరణ, మాతృ వందన యోజన, ఓటర్ నమోదు / మార్పులు, ఎఫ్ఆర్ఓ పట్టాలు, రేషన్ కార్డు సంబంధిత సేవలు, మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ నూతన కార్డులు మంజూరు కు దరఖాస్తుల స్వీకరణ సేవలు పొందాలని ఆయన తెలిపారు. గ్రామస్తులు తప్పకుండా హాజరై, తమకు అవసరమైన పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే వారు త మఆధార్, ఫోటో, బ్యాంక్ పాస్ బుక్, పాత పత్రాలు తమ వెంట తీసుకుని రావాలన్నారు.

# ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు..

**ఇల్లందు, జూన్ 19, ప్రభాతవార్త:**

ఎంపి రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యువనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఇల్లందులో జరుపుకోవడం సంతోషకరమన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసేవరకు కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పక్షపాతి అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవనం కొనసాగిస్తారని అన్నారు. అవినీతిరహిత పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, హరిహర క్షేత్ర ఆలయ కమిటీ



చైర్మన్ గందె సదానందం, ఇల్లందు పట్టణ, మండలం, టేకులపల్లి, గార్ల బయ్యారం, కామేపల్లి మండలాల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, దేవా నాయక్, కంబాల ముసలయ్య, రామారావు, నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, ఐఎన్టియుసి నేతలు జె. వెంకటేశ్వర్లు, పడిదల నవీన్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువును పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు...

**- వార్తా కథనానికి స్పందన**

**- కబ్జాదారుడిపై చర్యలు తీసుకోవాలని రైతుల వేడుకోలు**

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 19 – ప్రభాతవార్త:**

మండలంలోని బంగారుచెలక గ్రామంలో ఉన్న చెరువును ఆక్రమించుకుని ఓ వ్యక్తి జామాయిల్ తోట సాగు చేస్తున్న విషయాన్ని 'వార్తా'పత్రిక గురువారం 'దర్జాగా చెరువు కబ్జా' అనే శీర్షికతో ప్రచురితం చేసింది. ఈ కథనానికి ఇరిగేషన్ అధికారులు స్పందించారు. వెంటనే ఇరిగేషన్ డిఈ రాంబాబు ఆదేశాల మేరకు ఏఈ హుస్సేన్ చెరువును పరిశీలించారు. ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. అయితే చెరువు ఆక్రమించుకున్న సదరు వ్యక్తిని సైతం అక్కడికి పిలిపించి ప్రశ్నించగా రికార్డుల ప్రకారం చెరువు హద్దు ఎంత మేరకు ఉందో ఆ మేరకు తాను నాటుకున్న ప్లాంటేషన్ ని తీయించి వేస్తానని చెప్పారు. అయితే ఇదే విషయమై రైతులు సదరు వ్యక్తిని ప్రశ్నించగా బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆయకట్టు రైతులను ఇబ్బందులు గురిచేస్తున్న సదరు వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

అనంతరం ఏఈ హుస్సేన్ వివరణ కోరగా.... బంగారు చిలక వద్ద ఉన్న జివ్వ కోయకుంట చెరువును పరిశీలించడం జరిగింది. దానికి సంబంధించిన వివరాలు మావద్ద ఏమీ లేవు అయితే ప్రకారం చెరువు విస్తీర్ణం ఎంత ఉంటుందో అంత భూమి తీయడం జరుగుతుంది ఒకవేళ ఆక్రమణకు అయితే ఆ భూమిని కూడా రికవరీ చేస్తాము సగరు వ్యక్తిని ప్రశ్నించగా అద్దెన పట్టా భూమియాలు తెలిపాడు అయితే తన వద్ద ఉన్న భర్త దేవుని రికార్డులు ప్రకారం అతని భూమి సంబంధించిన హద్దులు, చెరువు హద్దులను నిర్దేశించడం జరుగుతుంది. అయితే మత్తడి లెవెల్ ఏ మేరకు ఉంటుందో ఆ మేరకు సరిచూసుకొని చెరువు విస్తీర్ణాన్ని కోలవడం జరుగుతుంది అని చెప్పారు అయితే పక్కనే ఉన్న భూమిలో సగం వరకు చెరువు ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోందని చెప్పారు.





వార్త

19 Jun 2025 - Page 12

## దర్జాగా చెరువు కబ్జా..

- ఆందోళనలో ఆయకట్టు, కింది గ్రామాల రైతులు
- జామాయిల్ తోట వేసిన కబ్జాదారుడు
- న్యాయం చేయాలంటూ రైతుల వేడుకోలు

లక్ష్మీదేవిపల్లి, జూన్ 18 – ప్రభాతవార్త:

చెరువు హద్దులు చూపిస్తున్న రైతులు

- ఆందోళనలో ఆయకట్టు, కింది గ్రామాల రైతులు

# పంచాయతీల అభివృద్ధి సమగ్రంగా అంచనా వేయాలి

**- పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై అవగాహన అవసరం**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, జూన్ 19 – ప్రభాతవార్త:**

పంచాయతీ అభివృద్ధి సూచిక ( పి ఎ ఐ 2.0)లో పేర్కొన్న అంశాలపై గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , మండల పంచాయతీ అధికారులు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ అనేది కేవలం ఒక ర్యాంకింగ్ సూచిక కాదని, గ్రామీణ అభివృద్ధిని మలుపుతిప్పే ఒక ప్రణాళికాత్మక మార్గదర్శక పద్ధతి. ఈ సూచిక ద్వారా గ్రామ పంచాయతీల ప్రదర్శనను వివిధ పారామీటర్లలో అంచనా వేయవచ్చు. విద్య, ఆరోగ్యం, తాగునీరు, పారిశుద్ధం, పర్యావరణం, డిజిటల్ లావాదేవీలు, మహిళా భాగస్వామ్యం వంటి విభిన్న అంశాల్లో పంచాయతీల స్థితిగతులు అర్థమవుతాయి అని పేర్కొన్నారు. కాబట్టి అందరు అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పోస్టర్లను ఆవిష్కరించి అన్ని మండలాలకు ఈ సర్వే ను అన్ని పంచాయతీలు మరియు గ్రామాలలో విస్తీర్ణంగా ప్రచారం చేయాలని మరియు సిటిజన్ ఫీడ్బ్యాక్ మొబైల్ యాప్ ద్వారా ఇవ్వాలని కోరినారు. వరదల పట్ల అందరూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఆపద సమయంలో అవసరమైన టార్చ్ లైట్లు, రోప్లు అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు మునగ సాగు, ఫామ్ పాండ్స్ నిర్మాణం, అజోల్ల పెంపకం తదితరు వాటి పైన అవగాహన కల్పించాలని సూచించారు. ఈ శిక్షణలో గ్రామీణాభివృద్ధికి సంబంధించి తొమ్మిది ప్రధాన అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. పేదరికం లేని మరియు మెరుగైన జీవనోపాధి పంచాయతీ, ఆరోగ్యకరమైన పంచాయితీ, బాలల స్నేహపూర్వక పంచాయతీ, తగినంత నీరు ఉన్న పంచాయతి, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ, పంచాయతీలలో స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు, సామాజికంగా న్యాయం మరియు సామాజికంగా భద్రత కలిగిన పంచాయతీ, సుపరిపాలనతో పంచాయతీ, మహిళా అనుకూల పంచాయతీ లపై గ్రామ స్థాయిలో మొత్తం 147 సూచికలు (బైనరీ – 65, న్యూమరిక్ – 82)పై శిక్షణ శిక్షణ ద్వారా అధికారులకు పంచాయతీ అభివృద్ధి సూచిక అమలు విధానాలపై అవగాహన కల్పించారు. జాతీయ స్థాయిలో మన జిల్లా గ్రామాలు ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమోళి, విద్య శాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా అధికారులుఅన్ని మండలాల ఏం పి డి ఓ లు, ఎంపీఓలు, ఏపీవోలు మరియు ప్రతి మండలం నుంచి ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# రాష్ట్ర మహాసభల జయప్రదంకి మోటార్ సైకిల్ ర్యాలీ

**ఇల్లెందు అర్బన్, జూన్ 19, ప్రభాతవార్త:**



టియుసిఐ జూన్ 21, 22 తేదీలలో నిజామాబాదులో జరుగు మహాసభను జయప్రదం చేయాలని గురువారం ఇల్లందులో టియుసిఐ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ప్రదర్శన చేపట్టారు. జిసిసి కార్యాలయం నుండి గోవింద్ సెంటర్, కొత్త బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం కొత్త బస్టాండ్ సెంటర్లో ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య జిల్లా సహాయ కార్యదర్శి, షేక్ యాకుబ్ షావలి, ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ జూన్ 21న నిజామాబాద్ లో భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని ఈసభలో టియుసిఐ జాతీయ అధ్యక్షులు అమ్రీష్ పటేల్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వనమాల కృష్ణ, కే సూర్యం ఎస్ఎల్ పద్మ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. ఈ సభలకు అన్ని రంగాల కార్మికులు కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశంలో 35 కోట్ల మంది కార్మికులకు సామాజిక భద్రత కనీస వేతనాలు ఇతర చట్టాలు అమలు కావట్లేదని వారి ఆరోపించారు, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ఆదానికి, అంబానీలకు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నదని దేశీయ పరిశ్రమలు దెబ్బతీసే విధానాలకు వ్యతిరేకంగా ఈ మహాసభలో చర్చించుకొని భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాల నిర్వహణ కోసం జరిగే ఈమహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు, జూన్ 22న తెలంగాణ వ్యాప్తంగా ఎన్నుకోబడిన 600 మంది ప్రతినిధులతో మహాసభ ప్రారంభమవుతుందని వారు తెలిపారు, ఈ ప్రదర్శనలో, టి యు సి ఐ ఏరియా నాయకులు బొల్లి సీతారాములు బోళ్ళ రవి, హమాలి యూనియన్ అధ్యక్షులు గట్టు ఎలేందర్, బ్రాంచి కార్యదర్శి కొత్తపల్లి రఘు వీరన్న పిల్లి మల్లేష్, వేముల గురునాథం, దుర్గ మహేష్ సదా, మోటం సంపత్, చంద్ర మోళి, సందీప్, వెంకటేష్ బాలాజీ నందు, భాజ్య శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి..

**ఇల్లందు టౌన్, జూన్ 19, ప్రభాతవార్త:**



మండలంలోని నిజాంపేట గ్రామంలో ఈ నెల 21న, రోటరీ క్లబ్ అఫ్ ఖమ్మం సెంట్రల్ ఆర్ఐ డిస్ట్రిక్ట్ 3150, హైదరాబాద్ యం ఎన్ జె క్యాన్సర్ వైద్యశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత ముందస్తు గర్భకోశ, రొమ్ము, నోటీ క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ఆర్టిఎన్. కందుల కొండల్ రావు, ప్రాజెక్ట్ స్పాన్సర్ ఆర్టిఎన్. పోటు ప్రసాద్ రావు కుటుంబ సభ్యులు గురువారం తెలిపారు. ఈ క్యాన్సర్ వైద్య శిబిరానికి 19 నుంచి 65 ఏళ్ల మహిళలు హాజరు కావచ్చుని పేర్కొన్నారు. అదేవిదంగా ఖమ్మం శరత్ మ్యాక్సి విజన్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేసి క్యాటరాక్ట్ అవసరమైన పేదవారికి ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. ఈ క్యాన్సర్ వైద్యశిబిరంలో డయాబెటీస్ ప్రొఫైల్, థైరాయిడ్ ప్రొఫైల్, లివర్ ఫంక్షన్ ప్రొఫైల్, రేనల్స్ టెస్ట్, లిపిడ్ ప్రొఫైల్ వంటి 57 రకాల పరీక్షలు చేయబడునన్నారు. ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తో రావాలని కోరారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండిరగ్ వేతనాలు చెల్లించాలి

**- విద్యార్థుల మెనూ చార్జీలు పెంచాలి**

దమ్మపేట, జూన్ 19 ప్రభాతవార్త:



మధ్యాహ్న భోజన కార్మికులకు పెండిరగ్ వేతనాలు వంట బిల్లులు, కోడిగుడ్డు బిల్లులు వెంటనే విడుదల చేయాలని, పెరుగుతున్న మార్కెట్ ధరలకు తగ్గట్టుగా విద్యార్థుల మెనూ చార్జీలు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గురువారం వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ ఆఫీసు నందు సమస్యలతో కూడిన వినస పత్రాన్ని లక్ష్మణ్ కు అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ నూతన విద్య సంవత్సరం ప్రారంభమైనప్పటికీ గత సంవత్సరం రావలసిన వంట కార్మికుల వేతనాలు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రస్తుతం స్కూళ్లలో మెనూ చార్టు ప్రకారం వంట చేయాలని ప్రభుత్వం చెబుతుందని పెరుగుతున్న ధర తగ్గట్టుగా మెనూ చార్జీలు పెంచకుండా మెనూ చార్టును ఎలా అమలు చేస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వంట కార్మికులకు శిక్షణల పేరుతో అనేక నిబంధనలు పెడుతుందని దానికి తగ్గట్లుగా వంట చేసేటప్పుడు ఉపయోగించే పరికరాలు ప్రభుత్వం ఎప్పుడు వంట కార్మికులకు అందిస్తుందో చెప్పటం లేదని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం పదివేల రూపాయలు వేతనం వెంటనే పెంచాలని గ్యాస్ కు గుడ్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రభుత్వమే సరఫరా చేయాలని, రెండు జతల కాటన్ యూనిఫామ్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, వెంకటమ్మ, లక్ష్మి, పాపమ్మ, బాలనాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండచమే లక్ష్యం

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

దమ్మపేట, జూన్ 19 ప్రభాతవార్త:





అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంచడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని గండుగులపల్లి హైస్కూల్‌లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి చలపతి రాజు పాల్గొన్నారు. డిఇఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో ప్రతి విద్యార్థి చదువుకునేలా ప్రోత్సహిస్తూ రాష్ట్రప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కల్పిస్తున్న వసతులను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ తన పదవీకాలంలో ప్రతి వ్యవస్థలో మార్పులు తీసుకొస్తానని విద్యా వైద్యం వ్యవసాయంతో పాటు అన్ని రంగాలలో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో దీటుగా అన్ని అంశాలలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులలో ముఖ్యంగా సెల్ ఫోన్ వినియోగం, హెయిర్ కటింగ్, డ్రస్సింగ్ తదితర విషయాలలో వచ్చే మార్పులను గమనించి జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. యువత ఇటీవల చెడు మార్గాల వైపు వెళుతున్న తరుణంలో వారిపై ప్రత్యేక నిఘా ఉంచి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రిబెట్ క్రిచెల్డ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సౌజన్యంతో పాఠశాలకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆట వస్తువులు, కంప్యూటర్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కీసరి లక్ష్మీ, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు సృష్టించుకోవడం అభినందనీయం

**- కారు గ్యారేజ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జారె**

దమ్మపేట రూరల్, జూన్ 19 ప్రభాతవార్త :



యువత స్వయంగా ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడం అభినందనీయమని అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. గురువారం మందలపల్లిలో నూతనంగా నిర్మించిన అక్కినేని కారు గ్యారేజీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వాహనాల సర్వీసింగ్ లకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాకుండా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కారు గ్యారేజ్ నెలకొల్పటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పామాయిల్ రైతు సంఘ నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, కెవి. సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు అడపా లచ్చయ్య దొర, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ అజయ్ కుమార్,అడపా రాంబాబు, వాసం శ్రీను, పర్వతనేని ప్రసాద్, శ్రీధర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతర పోరాటం

**- నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్**




అశ్వారావుపేట రూరల్, జూన్ 19 ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఐ నిరంతరం పోరాడుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ పేర్కొన్నారు. గురువారం సయ్యద్ మియా జానీ భవన్ లో పట్టణ కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం తో పాటు 13 మందితో కూడిన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ క్రమంలో సలీమ్ మాట్లాడుతూ భవిష్యత్తులో సిపిఐ పార్టీ యొక్క కార్యాచరణను, మునిసిపల్ ఎలక్షన్స్ లో సిపిఐ పార్టీ యొక్క కార్యాచరణకు సంబంధించిన కీలక నిర్ణయాలను తెలిపారు. వచ్చేనెల మొదలుకొని గడపగడపకు సిపిఐ అనే నినాదంతో ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టాలని, ప్రజలతో మమేకమై,ప్రజా సమస్యలను తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికై ప్రభుత్వంతో పోరాడే విధంగా ఒక కార్యాచరణ ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నూకవరపు విజయ్ కాంత్, చీపుర్ల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.




## ఆరోగ్యకర సమాజం కోసం 2కె రన్

**- ఎమ్మెల్యే జారె**

దమ్మపేట రూరల్, జూన్ 19 ప్రభాతవార్త :




ఆరోగ్యకరమైన సమాజం కోసమే 2కె రన్ అని అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ఒలంపిక్ డే సందర్భంగా గురువారం మందలపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాల నుండి ఏపీ ఆర్ ఎస్ పాఠశాల వరకు క్రీడాజ్యోతి వెలిగించి విజయవంతంగా రెండు కిలోమీటర్లు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఒలంపిక్ డే అంటే కేవలం క్రీడలు ఒకటే కాదని ఆరోగ్యానికి క్రమశిక్షణకు, యువత శారీరకంగా బలంగా ఉండేందుకు దోహద పడుతుందని తెలిపారు. టు కె రన్ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, క్రీడాకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుకాణదారులకు అవగాహన

దమ్మపేట రూరల్ జూన్ 19 ప్రభాతవార్త :




మండల పరిధిలోని మందలపల్లి జాతీయ రహదారికి ఆనుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణదారులకు అశ్వారావుపేట సిఐ అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రమాణాల దృష్ట్యా మందలపల్లి జాతీయ రహదారిపై రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నయని, జాతీయ రహదారి ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న వారిని రోడ్డు నియమాలు పాటించి ప్రమాదాల నివారణకు అశ్వరావుపేట సీఐ ఎస్ఐలు చర్యలు చేపట్టారు. దుకాణదారులు రోడ్డును ఆక్రమించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో దమ్మపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఐటీలో సీట్లు సాధించిన గురుకుల సిఓఈ విద్యార్థులు

దమ్మపేట రూరల్, జూన్ 19 ప్రభాతవార్త :

స్థానిక దమ్మపేట గిరిజన గురుకుల ప్రతిభ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు జేఈఈ మెయిన్ అడ్వాన్స్ 20 25 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి దేశంలోనే ప్రతిష్టాత్మక ఐఐటి, ఎన్ఐటి , సెంట్రల్ యూనివర్సిటీలలో సి ఓ ఈ విద్యార్థులు సీట్లు సాధించారు. వీరిలో భూక్య రవితేజ ఐఐటి ఖరగాపూర్, భూక్య మహేష్ ఐఐటి పాట్నా, భూక్య హరిచంద్ర ప్రసాద్ ఐఐటి రురికి లలో సీట్లు సాధించారు. అలాగే గీత కుమార్ ఎన్ఐటి వరంగల్, భూక్య ప్రసాద్ సెంట్రల్ యూనివర్సిటీ పంజాబ్ లలో సీట్లు సాధించారు.సీట్లు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను ప్రిన్సిపల్ సీతారాం అభినందించారు.









# భూముల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ఒకటే మార్గం

**- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



**కామేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:**

తెలంగాణలో భూముల సమస్యల పరిష్కారం కొరకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని గుర్తించి సులభంగా పరిష్కరించే విధానానికి నాంది పలుకుతూ తెలంగాణ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని,ఈ చట్టం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. భూ భారతి చట్టంపై అవగాహన,దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కామేపల్లి తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన కామేపల్లి మండ లం పండితాపురం గ్రామంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అనేక అంశాలు ప్రస్తావించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం లోప భూయిష్టంగా ఉందని,దా ని వల్ల రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, రైతుల ప్రయోజనాలు కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ, చట్టాన్ని అన్ని అంశాలను పరిశీలించి తీసుకువచ్చిందని,ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చా రు.అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న గ్రామకంఠం సమస్యలు, పెండింగ్లో ఉన్న సాదా బైనామాల సమస్యలు పరిష్కరించి క్రమబద్ధీకరించ టం, ప్రతి వ్యక్తికి ఆధార్ నెంబర్ లాగా వారి భూమికి కూడా భూదార్ నెంబర్ కేటాయిస్తారని, కొత్తగా పాస్ బుక్కులు జారీ చేస్తారని, ప్రతి సర్వే నెంబర్ కు గూగుల్ మ్యాప్ ద్వారా టాగింగ్ చేసి భూమి సరిహద్దులను కూడా నిర్ణయించే అవకాశం ఉంటుందని,దాని వలన భూమి ఆక్రమించబడడం గాని, తప్పుడు రిజిస్ట్రేషన్ చేయడా నికి కూడా ఎలాంటి అవకాశం ఉండదని భూ సమస్య పరిష్కారాలు కోర్టులకు వెళ్లకుండా తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలలో 60 రోజులలో పరిష్కారం అయ్యే అవకాశం ఉందని, చట్టం పారదర్శకంగా ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమం లో ఆర్ఐ సక్రు నాయక్, కొండాయిగూడెం పీఏసీఎస్ కార్యదర్శి దొడ్డ ముత్తయ్య, కామేపల్లి కార్యదర్శి గాదె నాగయ్య, బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య, సొసైటీ అధ్యక్షులు ధనియా కుల హనుమంతరావు, కొమ్మినేని శ్రీను, అంబడిపూడి సత్యనారాయణ, ముత్యాల వెంకటేశ్వర్లు, పల్లె ఉపేందర్, తిరుమల కొండ బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అతి ఆశలే...సైబర్ నేరగాళ్ల వారం

**- మోసపోయి బాధపడడం కంటే అవగాహనతో**

**వ్యవహరించడం మంచిది: వైరా ఎస్సైరామారావు**



**వైరా, జూన్19, ప్రభాతవార్త:**

మారుతున్న పరిణామాల దృష్ట్యా ప్రజలను రకరకాల ఆఫర్లతో రకరకాల మాటలతో మోసపూరితమైన వ్యవహారాలు చేస్తూ గురుడి కొట్టిస్తున్నారు. అలాంటి వారు చెప్పే మాటలు విని అత్యాశకు పోతే మనం మోసపోతాం. విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, మీకు బంపర్ ఆఫర్ వచ్చిందని, 50% కడితే చాలు అని, రకరకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేసూనత ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిసేనత అంత అధిక మొత్తంలో డబ్బులు తొరిగొస్తాయని నమ్మించి ప్రజలను మభ్యపెట్టే కొత్త టెక్నిక్‌లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్‌లోకి వస్తున్నారని, ఎస్సై రామారావు మాట్లాడుతూ రకరకాల స్కీములు పట్ల నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్త పడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. మొబైల్‌కు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లో అనేక కంపెనీల పేర్లతో బ్లూ లింక్ ద్వారా ఫైల్ వస్తుందని ఆనిని ఇన్‌స్టాల్ చేసుకున్నాక అప్లికేషన్‌లో రిజిస్టర్ అయిన తర్వాత ఒక వాట్సాప్ గ్రూపుకు యాడ్ చేస్తారని తెలిపారు. రకరకాల యాప్‌ల నుంచి లోన్‌లు ఇస్తామని మెసేజ్‌లు పంపుతారు. అత్యాశకు పోయి లోన్‌లు తీసుకొని ఇబ్బందులు గురికాకండి లోన్‌లు మీర కట్టలేని సమయంలో మీ ఫొటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెట్టి మిమ్మల్ని బెదిరిస్తారు. అందుకే ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలి. ముఖనయంగా యువత సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త పడాలి. ఎందుకంటే అత్యధికంగా యాప్‌ల విషయంలో త్వరపడి ఇది యువతని ఆ యువత ముందుగా జాగ్రత్త పడాలని సూచించారు. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలు తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఆలస్యం చేయకుండా 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కి గాని, సమీప పోలీస్‌స్టేషన్‌లో నైనా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.

# వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలు



**వైరా, జూన్19, ప్రభాతవార్త:**

వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు అధ్యక్షతన రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ జైపాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, మచ్చా బుజ్జి, పొదిలి హరినాథ్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, పాలేటి నర్సింహారావు, వీరంశెట్టి సీతారాములు, శ్రీరామనేని తిరుపతిరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, కొల్లి రమేష్, కాకాటి ఏసు, తోటకూర గోపి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**- టియుసిఐ ఏరియా కార్యదర్శి ధరావత్ సక్రు పిలుపు**

**కామేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామం లో రాష్ట్ర మహాసభల పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామేపల్లి, కారేపల్లి టి యు సి ఐ ఏరియా కార్యదర్శి ధారావత్ సక్రు మాట్లాడుతూ ప్రభుత్వ విభా గంలో విధులు నిర్వహిస్తున్నా రని గ్రామపంచాయతీ, ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదని ఇది చాలా బాధాకరమైన విషయమని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే వెంటనే ఈ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కార్మికుల వేతనాలు పెంచుతామని కార్మికుల పర్మినెంట్ చేస్తామని అనేక హామీలు ఇచ్చినటు వంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులను, గ్రామపంచాయతీ,మున్సిపల్, ఆశా,అంగన్వాడి,మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు తక్షణమే పెంచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఇదే సందర్భం లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర ప్రథమ సభలు నిజామా బాదులో జరుగుతున్నాయని ఈ మహాసభల్లో సంఘటిత అ సంఘటిత రంగ కార్మికులు హాజరుకావాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాల ను తీసుకొని ముందుకు సాగుటకు టి యు సీ ఐ ముందుకు సాగుతుందని, కావున కార్మిక వర్గం అంతా కూడా ఈ మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టియుసిఐ నాయకుల నరాటి నాగేశ్వరరావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# తల్లాడలో ఘనంగా రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలు

**తల్లాడ, జూన్ 19, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన తల్లాడలో ఏఐసిసి నాయకులు రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతిరెడ్డి, జక్కంపూడి కిషోర్, కటికి కిరణ్‌కుమార్, గోవిందు శ్రీను, కాపా రామారావు, చింటు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్‌లో ఇళ్ళ నిర్మాణానికి శంకుస్థాపన

**తల్లాడ, జూన్ 19, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చాక నియోజకవర్గానికి 3500 గృహాలు మంజూరు చేసిందని వెల్లగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుండేటి వీరారెడ్డి, పైడిపల్లి రవి, మర్సకట్ల బాబురావు, నున్నా శ్రీను, ఏఈ షేక్ ఆస్మా తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనిమియాపై అవగాహన

**తల్లాడ, జూన్ 19, ప్రభాతవార్త :**



ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్నమనోహర్ ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనిమియా అనే వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, హెల్త్ సూపర్‌వైజర్స్ పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ, వైద్య సిబ్బంది రాజశ్రీ, రాజకుమార్, సంజీవ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, రాంబాబు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి...

**- ఏఐటియుసి నేత నిమ్మటూరి...**



**సత్తుపల్లి జూన్ 19 ప్రభాతవార్త :**

మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సత్తుపల్లి నియోజకవర్గ పర్యటనకు వచ్చిన ఖమ్మం జిల్లా విద్యాశాఖ ప్రధాన అధికారి పర్యటనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్నం భోజనంకార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా విద్యాశాఖ ప్రధాన అధికారి సామినేని సత్యనారాయణ కి గురువారం వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మధ్యాహ్నం భోజనం వర్కర్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరా కోరగా మెనూ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్నం భోజన కార్మికులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని దీని తక్షణమే నిలుపుదల చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచి కార్మికులకు నెలకు పదివేల వేతనం అమలు చేయాలని ఈ సందర్భంగా రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గత ప్రభుత్వం 2023 అక్టోబర్ రెండో తేదీ నుంచి సీఎం పోషకాహార పథకాన్ని అమలు చేసిందని దానికి సంబంధించినటువంటి ఇప్పటివరకు దానికి సంబంధించిన బడ్జెట్ విడుదల కాలేదని దీని మూలంగా చాలామంది వంట కార్మికులు వేలాది రూపాయలు నష్టపోయారని తక్షణమే వారికి పెండింగ్లో ఉన్నటువంటి సీఎం పోస్కార పథకాన్ని రావాల్సిన నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గత సంవత్సరం రావాల్సిన కోడిగుడ్ల బిల్లులు 9, 10 తరగతిలో మెనూ చార్జీలు తక్షణమే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఒకటి నుంచి 8 తరగతి వరకు మెనూ చార్జీలను తక్షణమే ఇవ్వాలని కోరారు. అలాగే గత విద్యా సంవత్సరం నుంచి వంట పాత్రలు మంజూరయ్యాయని చెప్పారని ఇప్పటివరకు ఈ జిల్లాలో వంట పాత్రలు అందజేయలేదని తక్షణమే వంట పాత్రలు గ్యాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో తో మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేష్ రావు కాంప్లెక్స్ హెచ్ఎం శైలజ కుమారి ఏఐటియుసి సత్తుపల్లి మండల కార్యదర్శి తెరగారపు రామారావు మధ్యాహ్నం భోజనం కార్మికులు కర్లపూడి లక్ష్మి తెలగారపు కనకదుర్గ నిమ్మటూరి కృష్ణవేణి వల్లెపు కృష్ణమ్మ తదితరులు హాజరయ్యారు.

# ఇండస్ట్రియల్ పార్కులో హరిత... సంహారంపై ఎమ్మెల్యే ఆగ్రహం..

**- తూతూ మంత్రంగా చేసిన పనులుపై డిఈని మందలించిన ఎమ్మెల్యే**



**సత్తుపల్లి జూన్ 19 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామం లోని ఇండస్ట్రియల్ పార్కు ప్రదేశంలో పర్యావరణ పరిరక్షణ పేరుతో పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఆధ్వర్యంలో తూతూ మంత్రంగా చేసిన పనులు పై వార్త దినపత్రికలో గత వారం రోజులుగా "ఇండస్ట్రియల్ పార్కులో లక్షలు స్వాహా" హరిత సంహారం " తదితర వరుస కథనాలు రావడంతో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టరు మట్టా దయానంద్ విజయ్ కుమార్లు స్పందించి ఆ శాఖ ఇంజనీరింగ్ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పార్కులో పర్యావరణం పరిరక్షణ పేరుతో రెండు ఎకరాల విస్తీర్ణంలో 1800 మొక్కలు, నాటిపెంచడం, చుట్టూ సిమెంట్ పోల్స్ ఫెన్సింగ్ తీగ, ఐదు ఇంకుడు గుంటల కు గాను 15 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఈ నాలుగు రకాల పనులకు దాదాపు రెండు లక్షల 50 వేల రూపాయలు ఖర్చయ్యే పని,అన్ని లక్షల రూపాయలు ఇంజనీరు కాంట్రాక్టర్ కలిసి కాజేశారని ఆరోపణలు వచ్చాయి. చేసిన పనులు కూడా నాటినమొక్కలు లేకుండా, వేసిన సిమెంటు పోల్లు ఫెన్సింగ్ వైర్ ఇంకుడు గుంటలు నాసిరకం మెటీరియల్ తో చేశారని గ్రామస్తులు ప్రజాస్వామ్యవాదులు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. పైగా ఇట్టి పనులు విషయంలో స్థానిక ఎమ్మెల్యేకి తెలియకుండా గుట్టుగా ఇంజనీరు, కాంట్రాక్టర్, కలిసి తూతు మంత్రంగా పనులు చేసి డబ్బులు లక్షల రూపాయలు కాజేసారని ఎమ్మెల్యే అనుచరులు వార్త పత్రికలో వచ్చిన కథనాలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో సంబంధిత డీఈ పై తీవ్రస్థాయిలో మందలించటం జరిగిందని అనుచరుల ద్వారా తెలిసింది. అసలు ఈ జరిగిన వర్క్ కు ఎంత శాంక్షన్ అయింది, ఎంత పని అయింది ఎంత బిల్లు చేశారు సంబంధిత ఎస్టిమేట్ కాపీ ఆధారాలతో తీసుకురావాల్సిందిగా డి ఈ ని ఆదేశించినట్లు సన్నిహిత వర్గాల ద్వారా తెలిసింది. ఇన్ని లక్షల రూపాయలు పనులు చేపట్టేటప్పుడు కనీసం స్థానిక ఎమ్మెల్యేకి చెప్పకుండా సంబంధిత అధికారి, కాంట్రాక్టర్ తో కలిసి తొందరపడి చేయటంలో అర్థం ఏమిటి అని గ్రామస్తులు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



# కిష్టారం నర్సింగ్ కాలేజీని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్..





**సత్తుపల్లి జూన్ 19 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో ప్రభుత్వ మహిళా నర్సింగ్ కాలేజీని గురువారం ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ పి శ్రీజ సందర్శించారు. ఈ నర్సింగ్ కళాశాలలో దాదాపు 110 మంది విద్యార్థులు చేరి నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కళాశాల లను పరిశీలించి వసతి సౌకర్యాలపై ఆమె సమీక్షించారు. ఈ కళాశాలలో అన్ని గదులకు విద్యుత్ సౌకర్యం కల్పించి ఫ్యాన్లు టాయిలెట్స్ తదితర అన్ని వసతి సౌకర్యాలు విద్యార్థులకు కల్పించాలని గ్రామపంచాయతీ సెక్రటరీ రమణను అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆదేశించారు. అనంతరం తాళమడ గ్రామంలోని రైతు నున్న సత్యనారాయణ పొలంలో ప్రభుత్వం అందించిన పచ్చ రొట్ట విత్తనాలు సాగు విధానంపై, వరి నారు మల్లు, కొబ్బరి, ఆయిల్ ఫామ్ పంటలో అంతర్ పంటలుగా సాగు చేస్తున్న కోకో విధానాన్ని అడిషనల్ కలెక్టర్ శ్రీజ పరిశీలించి రైతులతో ముచ్చటించారు. అనంతరం రుద్రాక్షల్లో జరుగుతున్న గ్రామ సభలకు హాజరై అక్కడ నుంచి యాతాలకుంట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంను పరిశీలించి వసతిసౌకర్యాలను పరిశీలించారు. ఆమె వెంట తాసిల్దారు పున్నం సత్యనారాయణ ఏడిఏ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ ఏవో శ్రీనివాసరావు ఎంపీ ఓ టి కృష్ణ పంచాయతీ కార్యదర్శి రమణ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్న వారిలో ఉన్నారు.




# తెలుగుదేశానికి పూర్వ వైభవం తీసుకొద్దాం

**- మండల టిడిపి అధ్యక్షుడిగా మురళి రెడ్డి ఎన్నిక**



**వేంసూర్, జూన్ 19, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడిఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల పర్యవేక్షకులు కేతినేని హరీష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఏంసూరు గ్రామంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కరరావు అధ్యక్షతన గురువారం తెలుగుదేశం పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా భీమిరెడ్డి మురళి రెడ్డి, కార్యదర్శిగా మోరంపూడి సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా మోరంపూడి చంద్రశేఖర్ సహాయ కార్యదర్శిగా సాంబార్ సత్యనారాయణ, కొప్పుల సరోజిని, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని 15 గ్రామ పంచాయతీలోని గ్రామ శాఖ బాధ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు బొంతు విజయలక్ష్మీ తదితరులు హాజరైయ్యారు.

# సత్తుపల్లిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...



**సత్తుపల్లి జూన్ 19 ప్రభాతవార్త :**

ఏఐసీసీ నాయకులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరై జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయంలో ఈ సందర్భంగా డాక్టర్ దయానంద్ కేక్ కట్ చేసి పలువురకు ఈ సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం డాక్టర్ మట్ట దయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు మహిళకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్లకు ఉచితంగా విద్యుత్ కరెంటు 500 రూపాయలు కు వంట గ్యాస్ కనెక్షన్ 10 లక్షల రూపాయలకు ఆరోగ్యశ్రీ పథకం తదితర పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలపరిచి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు, గాదే చెన్నారావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య,కాంగ్రెస్ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు, తోట సుజలా రాణి పింగళి శామ్యూల్ నరుకుల్లా అప్పారావు, కమల్ పాషా, మానుకోట ప్రసాదు, పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు హాజరయ్యారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**



**నేలకొండపల్లి జూన్ 19 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. గురువారం ఆచార్లగూడెం గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేక్ ను ఆయన కట్ చేశారు. రాహుల్ గాంధీ జన్మదినోత్సవం ను పురస్కరించుకుని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు ఆచార్లగూడెం గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించారని ఆయన చెప్పారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించామని ఆయన చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని రకాలుగా గ్రామాలలో అభివృద్ధి పనులను చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, వడ్డే జగన్, పులిమి వీరారెడ్డి, నిర్మలారెడ్డి, మాగం సైదయ్య, లిక్కి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ పాఠశాల ప్రవేశాలకు పకడ్బందీగా పోటీలు

**- సీఎంఓ రాజశేఖర్ వెల్లడి**



**నేలకొండపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాల కోసం నిర్వహించే పోటీలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు సీఎంఓ, ఫిట్ ఇండియా జిల్లా నోడల్ అధికారి రాజశేఖర్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి గ్రామం లోని సింగారెడ్డి పాలెం, నేలకొండపల్లి లోని పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సింగారెడ్డి పాలెం పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. విద్యార్థులను కంప్యూటర్ గురించి అడిగి తెలుసుకున్నారు, వారి సామర్థ్యాన్ని చూసి ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం వికలాంగుల పునరావస కేంద్రంను ఆయన సందర్శించారు. అనంతరం స్థానిక విలేకరులతో రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాలోని రాజేశ్వర పురం గ్రామంలో ఉన్న భవిత కేంద్రం ను, నేలకొండపల్లి లోని వికలాంగుల పునరావస కేంద్రంలో విలీనం చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో వికాసం కేంద్రం గా పైలెట్ ప్రాజెక్టుగా నెలకొండపల్లిని ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు. వారికి అవసరమైన ఫిజియోతెరపి ,వివిధ పరీక్షలు నిర్వహించి వారిలో చైతన్యం కల్పించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఖమ్మం జిల్లాలో నెల 21 వరకు మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. జిల్లా స్థాయి లో స్పోర్ట్స్ పాఠశాల ప్రవేశాలకు సంబంధించిన పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల 22వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయనున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన పుస్తకాలు, నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. తల్లిదండ్రులు ప్రైవేట్ మోజులో పడి ప్రభుత్వ పాఠశాలను నిర్లక్ష్యం చేయవద్దని ఆయన అన్నారు. నెలకొండపల్లి కేంద్రంలో నెలకొన్న సమస్యలపై రాష్ట్ర అధికారులకు నివేదికను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు, సింగారెడ్డిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొండ గురవయ్యను పరామర్శించిన మంత్రి పొంగులేటి..



**కూసుమంచి, జూన్ 19 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలంలోని పోచారం గ్రామంలో ఇటీవలే గుండె ఆపరేషన్ చేయించుకొన్న కొండ గురవయ్యను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరామర్శించారు. మండల పర్యటనలో భాగంగా ఆయన గురవయ్య ఇంటికి వెళ్లి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకొని, ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో రామసహాయం వెంకటరెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాలలలో ఎన్రోల్మెంట్ పెంచే విధంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలి



**పెనుబల్లి, జూన్ 19, ప్రభాతవార్త:**

జిల్లా విద్యాశాఖాధికారి యస్. సత్యనారాయణ బడిబాటలో స్పోర్ట్స్ డేలో భాగంగా మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత, వి యం బంజర, కుప్పెనకుంట్ల పాఠశాలలను సందర్శించారు. ప్రతి పాఠశాలలలో ఎన్రోల్మెంట్ పెంచే విధంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. విద్యా సంవత్సరానికి మొత్తానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠశాల ప్రారంభంలోనే వెనుక బడిన విద్యార్థులను గుర్తించి, వారి సామార్థ్యాలు పెంచడానికి చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరూ టీమ్ వర్క్ చేస్తూ పాఠశాలకు సమాజంలో మంచి గుర్తింపు తేవాలన్నారు. వారి వెంట మండల విద్యాశాఖాధికారి యస్ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.




## చింతలతండాలో ప్రత్యేక శిబిరం విజయవంతం..

**- పాల్గొన్న మండల అధికారులు**

**కూసుమంచి, జూన్ 19 (ప్రభాతవార్త) :**



గైగొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చింతల్ తండా గ్రామంలో ప్రధానమంత్రి ధర్తీ ఆభాజన్ భాగీరథి అభియాన్ పథకంలో భాగంగా గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్టీ జనాభా అధికంగా ఉన్నటువంటి చింతలతండాలో ప్రత్యేక శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డులు, జన్ ధన్ బ్యాంక్ ఖాతాలు, ఎఫ్ఆర్ఏ టీటీలు, సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్డ్, కిసాన్ క్రెడిట్ కార్డులు, బ్యాంకు రుణాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలు, జనన తేదీ ధృవీకరణ పత్రాలు, ఎస్ హెచ్జీ మహిళా రుణాలు, ఆరోగ్య శ్రీ కార్డ్, ఇంటర్నెట్ సౌకర్యం, ఆరోగ్య శిబిరాలు, రైతు భరోసా మొదలైన వాటి కోసం ఎస్టీ లబ్ధిదారుల వ్యక్తిగత హక్కులపై గ్రామ స్థాయి లో అవగాహన కల్పించడం జరిగింది. సదరు వ్యక్తుల నుండి దరఖాస్తులు కూడా తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ జీ జ్యోతి, మండల వైద్యాధికారి డాక్టర్ సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి చంటి, హెచ్ డబ్ల్యూ ఎల్ బాలాజీ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ పుష్పవతి, ఎంఎల్ హెచ్ పీ తిరుపతిరావు, హెల్త్ సూపర్వైజర్ కిరణ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, టీఏఎన్ శ్రీనివాస్, ఎఫ్ఏ మల్లయ్య, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

**- కూసుమంచి రాజీవ్ చౌక్‌లో నిర్వహణ**

**- హాజరై కేక్ కట్ చేసిన మంత్రి పొంగులేటి**

**కూసుమంచి, జూన్ 19 (ప్రభాతవార్త) :**

రాహుల్ గాంధీ మంచి విజన్ ఉన్న నాయకుడు అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం రాహుల్ గాంధీ పుట్టినరోజు పురస్కరించుకుని కూసుమంచి మండలకేంద్రంలోని రాజీవ్ చౌక్ వద్ద పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి హాజరై చిన్నారితో కేక్ కట్ చేయించి, రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ రేపటి తరాలకు మార్గదర్శకులని, దేశ ప్రజల తరపున ప్రశ్నించే గొంతుక అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కూసుమంచి మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.



# సత్ఫలితాలనిస్తున్న ఆపరేషన్ చేయూత





## జనజీవన స్రవంతిలో కలవడానికి మావోయిస్టులు మొగ్గు చూపుతున్నారు

### - 12 మంది మావోయిస్టులు ఎస్పీ ఎదుట లొంగుబాటు

### - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, జూన్ 19 – ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81అండ్ 141 సీఆర్పీఎఫ్ టెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న సదుపాయాలను గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న (12) మంది నిషేదిత మావోయిస్టు పార్టీ సభ్యులు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై అరణ్యాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవడానికి మావోయిస్టులు మొగ్గు చూపుతున్నారని అన్నారు. వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 12 మంది మావోయిస్టులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. ఇందులో తొమ్మిది మంది పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారు. వీరితోపాటు 12 ఆయుధాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు 81 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసి ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై మావోయిజాన్ని వీడీ జనజీవన స్రవంతిలో కలవడానికి మావోయిస్టులు మొగ్గు చూపెడుతున్నారని అన్నారు. ప్రస్తుతం సీపీఐ మావోయిస్టు సాయుధ దళాల సంచారం తెలంగాణ, చతిస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నదని సరిహద్దు గ్రామ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టు దళాలకు సహకరించకూడదని విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా 2025 జనవరి నుంచి నేటి వరకు వివిధ కేడర్లలో పని చేస్తున్న 294 మంది మావోయిస్టులు లొంగిపోవడం జరిగిందని అన్నారు. ఇకపైన ఎవరైనా లొంగిపోదలుచుకుంటే స్థానిక పోలీస్ స్టేషన్, లేదా బంధువుల ద్వారా గాని, నేరుగా అధికారుల ను సంప్రదించి జనజీవన స్రవంతిలో కలవాల్సిందిగా ఎస్పీ కోరారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ సంవత్సరం జనవరి 2025 నుండి ఇప్పటివరకు వీరితో కలిపి 294 మావోయిస్టు దళ సభ్యులు వివిద ఈసీఎం 03, ఏసీఎంలు 17, పీఎంఎస్ 34, మిలీషియా మెంబర్లు 107, ఆర్‌పీసీ మెంబర్లు 35, డీఏకేఎంఎస్/కేఏఎంఎస్ఎస్ 47, సీఎన్ఎం మెంబర్లు 30, జీఆర్‌డీ మెంబర్లు 21 జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందడం జరిగినది. ప్రస్తుతం సీపీఐ (మావోయిస్టు) సాయుధ దళాల సంచారం తెలంగాణ ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలలో ఉన్నది. ఈ సరిహద్దు గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితులలో మావోయిస్టు దళాలకు సహకరించకూడదు. మావోయిస్టుల సమాచారము తెలిసినట్లయితే వెంటనే దగ్గరలో గల పోలీస్ స్టేషన్ లలో గాని లేదా జిల్లా ఉన్నతాధికారులకు గాని తెలియజేయాలి. ఇలా ప్రజలు అందించిన సమాచారం ద్వారానే ఇటీవల ములుగు జిల్లాలో (20) మంది సాయుధ దళ సభ్యులను అరెస్టు చేయడం జరిగింది, అలాగే (12) ఆయుధాలను కూడా జప్తు చేయడం జరిగింది.

### చికిత్స కంటే నివారణే మేలు

జనజీవన స్రవంతిలో కలిసిన అజ్ఞాత సాయుధ దళ మావోయిస్టులకు తెలంగాణ ప్రభుత్వము పోలీస్ శావెనువెంటనే తగిన రివార్డు ఇవ్వడం జరుగుతుంది. ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ సహకారంతో అవసరమైన దీర్ఘకాలిక పునరావాస సౌకర్యాలు కూడా కలిపించబడును. మావోయిస్టు అజ్ఞాత సాయుధ దళాలు తెలంగాణ ప్రాంతంలో సంచరించినట్లయితే ఏ ఒక్క దళ సభ్యుడు కూడా పోలీసు శాఖ తీసుకునే చట్టపరమైన చర్యల నుండి తప్పించుకోలేడు, దానికి ఉదాహరణ గత సంవత్సరం 2024లో, ఇటీవలే వివిధ ప్రాంతాలలో జరిగిన ఎదురుకాల్పులలో కర్రగుట్టలతో పాటు, మావోయిస్టులు మొత్తం (31) మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోవడాన్ని మనం మరువకూడదు. తెలంగాణ ఎన్నటికీ వీరికి ఆశ్రయం కాజాలదు. ఇక్కడ ప్రజలు చాలా చైతన్యవంతులు వారు కాలం చెల్లిన, ఆచరణాత్మకం కాని సిద్ధాంతాలను పరిగణలోకి తీసుకునే కాలం ఎప్పుడో చెల్లిపోయింది. మావోయిస్టులు ఇప్పుడు ఖిదావో రేవోఖి కంటి నివారణి మేలని గ్రహించాలి. అనుభవ పూర్వక సూచన ఏమిటంటే, అజ్ఞాత దళ సభ్యులు, వారికి సహకరించే మిలీషియా, ఆర్పీసీ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జనజీవన స్రవంతిలో కలిసి మీ కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవనం గడుపుటకు, మీ అభివృద్ధికి కావలసిన పునరావాస సౌకర్యాలు కల్పించుటకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు కృషి చేస్తారు. ఈరోజు లొంగిపోయిన 12 మంది మావోయిస్టు దళ సభ్యులకు తక్షణ సహాయంగా ప్రతి ఒక్కరికి 25 వేల రూపాయల చొప్పున మొత్తం నగదు 3,00,000/ ఇవ్వడం జరుగుతుంది. తదుపరి వారి క్యాడర్ల వారిగా మిగతా నగదును, ఆధార్ కార్డులు మరియు బ్యాంక్ అకౌంట్స్ తీసుకున్న తర్వాత వారి బ్యాంకు ఖాతాలలో మొత్తం 26,00,000/ చెక్కుల రూపంలో వేయబడును. ఇప్పటికి లొంగిపోయి, జన జీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులకు తక్షణ సహాయంగా ప్రతి ఒక్కరికి 25 వేల రూపాయలు ఇంతకు ముందే ఇవ్వడం జరిగింది. ఇపుడు మిగిలిన సహాయంగా, ఏడుగురు మాజీ దళ సభ్యులకు వారి ర్యాంకుల వారిగా మొత్తంగా 12 లక్షల రూపాయల నగదును చెక్కుల రూపంలో అందిస్తున్నాము. ముఖ్య గమనిక: మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర స్థాయి నాయకులు సత్వరమే జనజీవన స్రవంతిలో కలిసి ప్రజాస్వామ్య పద్ధతులలో, ప్రజల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పోలీస్ శాఖ సూచిస్తున్నది. జనజీవన స్రవంతిలో కలిసి మావోయిస్టు అగ్ర నాయకులకు ప్రత్యేకమైన పునరావాస చర్యలు తీసుకొనుటకు పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుంది.

# సింగరేణి వ్యాప్తంగా రేపు యోగా డే వేడుకలు

### - అన్నీ ఏరియాలలో జరిగే ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా జీఎం సమీక్ష

**కొత్తగూడెం, జూన్ 19 – ప్రభాతవార్త:** జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ వ్యాప్తముగా అన్ని ఏరియాల గనులు, డిపార్ట్మెంట్లు మరియు సింగరేణి పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025 వేడుకల ఏర్పాట్లపై అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో జనరల్ మేనేజర్(పర్సనల్) జి.వి.కిరణ్ కుమార్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్(పర్సనల్) జి.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ... సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025 సంధర్భముగా అన్ని గనులు, డిపార్ట్మెంట్లు, సింగరేణి పాఠశాలల్లో యోగా కార్యక్రమాలను ఘనముగా నిర్వహించాలని, ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం లో సింగరేణి సంస్థ లో పనిచేసే ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు కార్మికులు కూడా పాల్గొనేలా చూడాలని తెలిపారు. అనంతరం ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కారుణ్య నియమకాలు, టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియలను వేగవంతం



చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజేఎం మురళీధర్‌రావు, డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణ రావు, బి. శివకేశవరావు, ముకుంద సత్యనారాయణ, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా : ఏన్కూర్, ఖమ్మం అర్బన్, కల్లూరు రూరల్
భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి, ఇల్లందు రూరల్, సుజాతనగర్
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364